నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 13, మార్చి 2023 16 పేజీలు


## వ్యవసాయం వ్యాపారం కాదు.. మన జీవన విధానం

హైకోర్టు జడ్జి




2లో...



# ఒత్తిడిపై.. విమర్శలు

2019-20, 2020-21 విద్యా సంవత్సరాల్లో కరోనా కారణంగా విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారు. ముఖ్యంగా పేద, మధ్య తరగతి విద్యార్థులు ఆశించిన స్థాయిలో నాలెడ్జ్‌ను సాధించలేకపోయారు. 2021-22 విద్యా సంవత్సరంలో సగం రోజులు మాత్రమే పాఠశాలలు నడిచాయి. పాఠశాలలు, కళాశాలల్లో సగం పనిదినాల్లో ఆఫ్‌లైన్ తరగతులు నిర్వహించారు. సిలబస్‌ను కూడా కుదించి వార్షిక పరీక్షలు



నడిగూడెం, ప్రభాతవార్త : దేశంలో కరోనా వ్యాపించిన సమయంలో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించి ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల్లో చదవడం, రాయడంలో నైపుణ్యాలు దెబ్బతిన్నాయి. వరుసగా రెండు విద్యా సంవత్సరాలు పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు నిర్వహించకుండానే పై తరగతులకు ప్రమోట్ చేసిన సంగతి తెలిసిందే. పదవ తరగతి విద్యార్థులను ఇంటర్నల్ మార్కుల ఆధారంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరంలో వచ్చిన మార్కుల ఆధారంగా పాస్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో విద్యార్థులు ఆశించిన స్థాయిలో ఆయా సబ్జెక్టులలో పూర్తి స్థాయి అవగాహన, విజ్ఞానాన్ని పొందలేకపోయారు.

వివరాలు 2లో..

కళాశాలల వివరాల సేకరణ

కఠినంగా వ్యవహరించేలా చర్యలు




2లో..

## ఐదు మాసాలుగా అందని.. వేతనాలు

-ఆత్మహత్యలే శరణ్యమంటున్న జిపి కార్మికులు

-చోద్యం చూస్తున్న అధికారులు

గుండాల ప్రభాతవార్త: దినం పనిచేస్తే తప్ప పూటగడవని గ్రామపంచాయతీ కార్మికులకు గత ఐదు మాసాలుగా వేతనాలు లేకపోవడంతో అర్థాకలితో అలమటిస్తున్నారు. వాతపెట్టి వెన్న పూసిన తరహాలో వేతనాలను పెంచుతున్నట్లు తీపికబురు ఒకవైపు చెపుతూనే మరో వైపు గ్రామపంచాయతీ కార్మికులతో మల్టీపర్పస్ పేరుతో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు గ్రామ పరిధిలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధన లోబడి విధులు నిర్వహించాలని ఆదేశాలు



జారీ చేసింది. గత ఐదు మాసాలుగా ఖజానాలో కాసులు ఉండి వేతనాలు చెల్లించకుండా అధికార యంత్రాంగం గ్రామపంచాయతీ ఖాతానాలను ఫ్రీజింగ్ చేసింది. గత సంవత్సరం అక్టోబర్ మాసం నుంచి గ్రామ పంచాయతీ వర్కర్లకు వేతనాలు లేకపోవడంతో నిత్యం అప్పుల సుడిగుండంతో కాలం వెళ్లదీస్తున్నారు.

## బీసీ కులాల ఆత్మగౌరవ భవనాలు పరిశోధనలకు కేంద్ర బిందువు కావాలి

తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్




2లో...

## హెల్మెట్‌లేని ప్రయాణం ప్రమాదకరం

-డీసీపీ రాజేష్ చంద్ర

బొమ్మలరామారం ప్రభాతవార్త: హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం అని యాదాద్రి భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర అన్నారు. ఆదివారం మండల రంగపురం



2లో...



2లో...

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

-ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

గుండాల ప్రభాతవార్త: మహిళా సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దపీట వేస్తున్నారని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మహేంద్ర యువసేన, బండ కొత్తపల్లి సంఘ బంధం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

# ఒత్తిడిపై విమర్శలు

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించారు. 2022-23 విద్యా సంవత్సరంలో మాత్రమే పాఠశాలలు, కళాశాలలు జూన్‌లోనే ప్రారంభించి భోదన మొదలెట్టారు. పరిస్థితులు ఈ రకంగా ఉన్న నేపథ్యంలో ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ర్యాంకులు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పలుచోట్ల విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు చోటుచేసుకోవడంతో ఇంటర్ బోర్డు ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు, ప్రథమ సంవత్సరం ఎథిక్స్, ఎన్విరాన్‌మెంటల్ పరీక్షలు పూర్తి అయ్యాయి. మార్చి 15 నుండి వార్షిక, థియరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు పలువురు తీవ్ర మానసిక ఒత్తిడి గురై పలుచోట్ల ఆత్మహత్యలకు పాల్పడుతుండడంతో ఇంటర్ బోర్డు అధికారులు నిఘా పెంచారు. విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రైవేట్ కళాశాలల వివరాలను తీసుకుంటున్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇంటర్ బోర్డు అధికారులు వివరాల సేకరణలో నిమగ్నమయ్యారు. ర్యాంకుల మాట అటుంచితే ఒత్తిడితో విద్యార్థుల బంగారు భవిష్యత్ నాశనమవుతుందని పలువురు విద్యావేత్తలు అభి ప్రాయపడుతున్నారు. విద్యార్థులను చదువులో వారికున్న సామర్థ్యాల ప్రకారం గ్రూప్‌లుగా విభజించి విద్యాభోదన చేస్తున్న విషయమై కూడా ఆరా తీస్తున్నారు. అంతే కాకుండా ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో భోదనా పద్దతులు, విధానాలకు సంబంధించి వివరాల సేకరణ పనిలో అధికారులు ఉన్నారు. ప్రభుత్వం కూడా ఆత ్మహత్యల నివారణ విషయంలో అన్ని కోణాల నుండి జాగ్రత్తలు తీసుకునేలా ప్రయత్నిస్తుంది. తక్కువ మార్కులు సాధిస్తున్న విద్యార్థులు మెరుగైన మార్కులు పొందాలనే ఉద్దేశ్యంతో ఒత్తిడి పెంచడంతో ఉత్పన్నమవుతున్న సమస్యలను సైతం అధికారులు క్షుణ్ణంగా తెలుసుకుంటున్నారు. ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్దంగా నిర్వహించే ప్రైవేట్ జూనియర్ కళాశాలల విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరించేలా చర్యలు తీసుకోనున్నారు. జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారుల ద్వారా నివేదికలు అందగానే విద్యార్థులను ఒత్తిడికి గురి చేసే ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై చర్యలు తప్పవంటున్నారు. ప్రస్తుత పరిస్థితులను, జనరేషన్‌ను గమనిస్తే విద్యార్థుల మనస్తత్వం ఎంతో సున్నితంగా తయారైంది. గట్టిగా వారిని మందలించే పరిస్థితులు లేవు. ఈ క్రమంలో చదువు విషయంలో ఒత్తిడి తెస్తే సమస్యలు ఏర్పడుతున్నాయి. సదరు సమస్యల ప్రభావం కళాశాలల నిర్వాహకులు, ప్రభుత్వంపై పడుతుంది. తద్వారా కఠినంగా వ్యవహరించాల్సి వస్తుంది. ఒత్తిడి లేని విద్యనందించాలని పలువురు విద్యావంతులు, విద్యార్థి సంఘాల నాయకులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

**నిబంధనలు అతిక్రమించకుండా చూడాలి: కాసాని కిషోర్**

ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు నిబంధనలను అతిక్రమించకుండా ఇంటర్ బోర్డు అమలు చేస్తున్న నిబంధనలు పాటించేలా చూడాలి. ర్యా ంకుల కోసం విద్యార్థులను వేధింపులకు గురి చేయడం సరైంది కాదు. నాణ్యమైన విద్యనందించాలే తప్ప వేధింపులకు పాల్పడితే అందుకు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యమే భాద్యత వహించాలి. కళాశాలలకు మంచి పేరు రావాలనే ఉద్దేశ్యంతో ర్యాంకులు తెప్పించాలని విద్యార్థులను ఒత్తిడి చేయడం సమంజసం కాదు. ఈ విషయంలో అధికారులు నిఘా ఉంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలి.

# ఐదు మాసాలుగా అందని వేతనాలు

(మొదటి పేజీ తరువాయి..)

ఇదిలా ఉండగా గ్రామపంచాయతీలో ఏళ్ల తరబడి నుండి పంపు డ్రైవర్లుగా, కారోబార్లుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మల్టీపర్పస్ పేరుతో మురికి కాలువలు, వీధులను శుభ్రం చేయడంతో పాటు గ్రామపంచాయతీలో ఏళ్ల తరబడి నుండి పంపు డ్రైవర్లుగా, కారోబార్లుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మల్టీపర్పస్ పేరుతో మురికి కాలువలు, వీధులను శుభ్రం చేయడంతో పాటు గ్రామపంచాయతీకి కేటాయించిన ట్రాక్టర్లను డ్రైవింగ్ చేయాలంటూ నిత్యం అధికారుల నుంచి ఒత్తిళ్లకు ఎదుర్కొంటున్నారు. వాస్తవంగా కారో బార్లు, బిల్ కలెక్టర్లు గ్రామపంచాయతీ ఇంటి పన్నులు, నల్ల పన్నులు వసూళ్లు చేయాల్సిన చేతులే మల్టీపర్పస్ నిబంధనల కింద ట్రాక్టర్లను తోలడంతోపాటు విధిలో చెత్తను శుభ్రం చేస్తున్న సంఘటనలుగా ఉన్నాయి. వాస్తవంగా ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు లేక అందుబాటులోనే కుటుంబ పోషణాలను నిమిత్తం దశాబ్ద కాలంగా గ్రామపంచాయతీల్లో నామమాత్రపు వేతనాలపై విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ పరిధిలో పనిచేసే సిబ్బంది అందరికీ ప్రతినెల రూ.8500 చొప్పున వేతనాలు చెల్లించాలంటూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఫలితంగా వెట్టి చాకిరి నడుమ దశాబ్దల తరబడి నామమాత్రము వేతనాలపై విధులు నిర్వహిస్తున్న సిబ్బంది జీవితాల్లో వెలుగు రేఖలు నిండిన వాతావరణం కనిపించింది. వాస్తవంగా గ్రామపంచాయతీ వీధులను, మురికి కాలువలను శుభ్రం చేసే కార్మికులతో పాటు పంపు డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లు సైతం పారిశుద్ధ్య పనులను నిర్వహించక తప్పడం లేదు. ఇంత దయనీయ జీవితాలతో కాలం వెళ్లదీస్తున్న కార్మికులకు వేతనాలు చెల్లించకుండా గ్రామపంచాయతీ ఖాతాలను సంబంధిత అధికారులు ఇటీవల ఫ్రీజింగ్ చేశారు. ఫలితంగా గ్రామపంచాయతీ కార్మికులు కుటుంబ పోషణ నిమిత్తం నిత్యవసర సరుకులను కొనుగోలు చేయడానికి చేతిలో చిల్లి గవ్వలేక గత ఐదు మాసాలుగా హరిగోసలు పడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 17 మండలాల పరిధిలోఇ 421 గ్రామపంచాయతీల్లో సుమారుగా 1750 మంది గ్రామపంచాయతీ కార్మికులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం వెట్టిచాకిరి నడమ విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి ఏనెలకు ఆనెల వేతనాలు చెల్లించి వారికి ఏ మేరకు భరోసా కల్పిస్తారో వేచి చూడాల్సిందే.

## బీసీ కులాల ఆత్మగౌరవ భవనాలు పరిశోధనలకు కేంద్ర బిందువు కావాలి

నల్లగొండ టౌన్, మార్చి 12 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలను గౌరవించేలా వివిధ బీసీ సంఘాలకు నిర్మిస్తున్న ఆత్మ గౌరవ భవనాలు ఆయా కుల వృత్తులను ఆధునికీకరించేలా తమ జాతి అభివృద్ధికి పరిశోధన కేంద్ర బిందువు కావాలని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. సృష్టికి మూలం స్త్రీ అని, అలాంటి మహిళామణులను గౌరవించేలా సత్కారం చేయడం హర్షణీయమన్నారు. విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వివిధ రంగాల్లో పనిచేస్తున్న విశ్వబ్రాహ్మణ మహిళలకు స్థానిక విశ్వకర్మ భవన్‌లో అందించిన విశిష్ట సేవా పురస్కారాల మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మునుషులంతా ఒక్కటేనని లోక కళ్యాణార్థం తన భోదనను వ్యాప్తి చేస్తూ బ్రహ్మం తత్వాన్ని జ్ఞానాన్ని వ్యాప్తి చేసిన జగద్గురు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చెప్పిన సత్యాలు నేడు అనేక దర ్ణాలుగా కనిపిస్తున్నాయన్నారు. సమాజానికి నాగరికతతో పాటు ఎన్నో అంశాలను తెలిపినటువంటి మూలపురుషుడు విశ్వకర్మ అన్నారు. తెలంగాణలో అక్షరాస్యతలో చూస్తే ఐదు శాతం విశ్వబ్రాహ ్మణ వంశీయులు ఉన్నారన్నారు. స్త్రీ శక్తిని గౌరవిస్తూ 48 మంది మహిళలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ మారోజు నందకుమార్ ఆచారి, కొండోజు పుల్లయ్య, పర్వతం శోభారాణి పాల్గొన్నారు.

## హెల్మెట్‌లేని ప్రయాణం ప్రమాదకారం

(మొదటి పేజీ తరువాయి..)



చౌరస్తాలో ఆకస్మికంగా వాహనాలను తనిఖీ చేసి అనంతరం మాట్లా డుతూ.. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నాడపొద్దు అని, సరైన పాత్రలు లేని వాహనాలు పట్టుకున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనుమానం వచ్చిన వారికి వెంటనే 100కి డయల్ చేయాలని సూచించారు.



## వ్యవసాయం వ్యాపారం కాదు... మన జీవన విధానం: హైకోర్టు జడ్జి

మర్రిగూడ, మార్చి 12 ప్రభాతవార్త



వ్యవసాయం వ్యాపారం కాదని మన జీవన విధానమని హై కోర్టు జడ్జి మాధవి పటోళ్ల అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రామ భారతిలో దాతల సహకారంతో నిర్మించిన నూతన భవనాన్ని ఆమె ప్రారంభించారు. ముందుగా గ్రామ భారతిలో ఆవాస విద్యార్థు లు గౌరవప్రదంగా ఆమెకు ఆహ్వానం పలికారు. జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆధ్వర్యంలో పోలీసులు గౌరవ వందనాన్ని సమర్పించారు. అనంతరం గ్రామభారతిలో జ్యోతిప్రజ్వలన గావించారు. పటోళ్ల రాంరెడ్డి నూతన భవనాన్ని ఆమె ప్రారంభించారు. ప్రముఖులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతీయ జీవన సంస్కృతి, గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, చైతన్యం కావాలని కోరారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఒకరికొకరు పరస్పరం సహకారం అందించుకోవాలన్నారు. ఉన్నత కుటుంబం నుండి వచ్చి అత్యున్నత పదవిని అలంకరించినప్పటికీ సమాజానికి సేవ చేయాలనే ఆలోచన తమ కుటుంబానికి ఉందన్నారు. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించే వారంతా వ్యవసాయదారులేనన్నారు. గ్రామాల్లో నవోదయాన్ని యువకులు పాటిస్తే పల్లెల్లో ప్రతి ఒక్కరు మహోదయానికి అలవాటుపడతారని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరు సేంద్రీయ ఆహారపు అలవాట్ల వలన ఆరోగ్యంగా ఉంటారని, విషతుల్యమైన ఆహారాన్ని తీసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అవకాశం ఉన్నప్పుడు ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని, కల్తీ లేని ఆహార పదార్థాలైన జొన్నలు, సజ్జలు వంటి ఆహార ధాన్యాలను పండించుకోవాలని కోరారు. గ్రామభారతి ఆలోచన విధానాన్ని కూడా ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరారు. అనంతరం పలువురు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు ఆర్థికంగా, ప్రకృతి వనరులు సమకూర్చు కుంటే ఆర్థికంగా అధిగమించ వచ్చని సూచించారచు. పలు వురు గ్రామాలను ప్లాసిక్ రహిత గ్రామా లుగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. జలం, విద్యుత్, ధనాన్ని పొదుపు చేసుకుంటే ఆర్థికంగా బలపడవచ్చని సూచించారు. అనంతరం గ్రామ భారతి నారీ శక్తి పురస్కారాన్ని నల్లగొండ వాసి శశికళ, ఆసిఫాబాద్ జిల్లా మదని సునంద, యాదాద్రి భువనగిరి జిల్లా జిట్ట జ్యోతి బాల్‌రెడ్డిలు అందుకున్నారు. పలువురిని గ్రామభారతి ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అదే విధంగా గ్రామభారతి ఆధ్వర్యంలో హైకోర్టు జడ్జి శాలువాలు, పూలమాలలు, మెమొంటోలను సమర్పించారు. లక్ష రూపాయల నగదును ఆమె గ్రామభారతి అభివృద్ధికి కేటాయించారు. అదే విధంగా రంగారెడ్డి కడ్తాల్ మండలం రావిచెడు గ్రామానికి చెందిన ఎన్ ఆర్ఐ చింతల రాకేష్ రూ. 2 లక్షల విరాళాన్ని ప్రకటించారు. కార్య క్రమంలో సంగిరాల హనుమంతరెడ్డి, పల్స కరుణాకర్‌గౌడ్, ఉట్కూరి లిం గం, సుధాకర్, రాజిరెడ్డి, స్తంభాద్రిరెడ్డి, జగాల్‌రెడ్డి, నరేంద్రబాబు, మో హనయ్య, మదన్‌గుప్తా, నరేందర్‌రెడ్డి, సూర్యకళ పాల్గొన్నారు. ఎస్పీ అపూర్వరావు ఆధ్వర్యంలో దేవరకొండ డిఎస్పీ నాగేశ్వరరావు సమక్షంలో నాంపల్లి సిఐ విఠల్‌రెడ్డి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మహిళా సంక్షేమం కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పనులను అమలు చేస్తున్నందున మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళా ప్రజాప్రతి నిధులను, సంఘ బంధం సభ్యులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోషన్, జడ్పిటిసి కోల్కొండ లక్ష్మీ రాములు, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు బండ రమేష్ రెడ్డి, సర్పంచులు గోపాల్‌దాసు, బిక్షమమ్మ వెంకన్న, పందుల రేఖ, వివోఏ గద్వాల సువర్ణ, సంఘం బంధం అధ్యక్షురాలు దూదిమెట్ల సోమలక్ష్మి, ఉపాధ్యక్షురాలు బూర్గుల నీలమ్మ, కార్యదర్శి గోపాల్ దాస్ పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల సేవలు ఎనలేనివి ; ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

(కోదాడ రూరల్, మార్చి 12 ప్రభాతవార్త



గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వర్తక సంఘ భవనంలో గ్రామీణ వైద్యుల నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఆపదలో ఉన్న ప్రజలకు గ్రామీణ వైద్యులు ప్రధమ చికిత్స చేసి ఎంతో మంది ప్రజల ప్రాణాలు కాపాడుతున్నారని వారి సేవలను కొనియాడారు. ప్రాణాలు కాపాడడానికి ప్రధమ చికిత్స ముఖ్యమని గ్రామీణ వైద్యులు పేదలకు గ్రామాల్లో నిత్యం అందుబాటులో ఉండి వారి ఆరోగ్యాలను, ప్రాణాలను కాపాడుతున్నారని వారి సేవలను కొనియాడారు. గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం తరపున శిక్షణ అందించి వారి సేవలను మెరుగుపరుస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో గ్రామీణ వైద్యులకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. సంక్షేమ పథకాలు కల్పిస్తున్న సీఎం కెసిఆర్ వెంట గ్రామీణ వైద్యులు నడవాలన్నారు. గ్రామీణ వైద్యులకు తాను అండగా ఉంటానన్నారు. గ్రామీణ వైద్యుల అసోసియేషన్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సమావేశ అధ్యక్షులు భూతం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు భుజంగరావు, కార్యదర్శి వెంకన్నగౌడ్, నాయకులు నాగరాజు, కాసాని సత్యం, అంజిరెడ్డి, పాలడుగు నాగరాజు, ఖాజా, సౌరి, శ్రీకాంత్, ఉద్దండు తదితరులు పాల్గొన్నారు.

# బలహీనవర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి

నడిగూడెం, మార్చి 12 ప్రభాతవార్త



బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి టిడిపి ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని కోదాడ నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ ఒరుగంటి ప్రభాకర్, మండల కన్వీనర్ గుండు నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని కాగితరామచంద్రాపురంలో ఆదివారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ధనిక రాష్ట్రంగా మారడానికి తెలుగుదేశం పార్టీనే కారణమన్నారు. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి అప్పుల రాష్ట్రంగా మార్చిందన్నారు. ప్రజల్లో రాజకీయ చైతన్యం తెచ్చింది టిడిపి అన్నారు. విద్యా సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి అన్ని రంగాల్లో మహిళలు సాధికారత సాధించేందుకు విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత టిడిపికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల కనీ ్వనర్ గురవయ్య, వైస్ ఎంపిపి జనపనేని జానకి కృష్ణారావు, శ్రీమన్నారాయణ, వివేక్, చక్రాల పిచ్చయ్య, ప్రసాద్, రఫీ, జహీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి వార్షికోత్సవ ప్రచార రథం ప్రారంభం

కోదాడ టౌన్, మార్చి 12 ప్రభాతవార్త



ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరు దైవచింతనను కలిగి ఉండాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ంలో బొడ్రాయి పున:ప్రతిష్ట కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 14న జరగనున్న 5వ వార్షికోత్సవ ప్రచార రథానికి వారు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. బొడ్రాయి ప్రతిష్ట జరిగిన నాటి నుండి కోదాడ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలన్నారు. పట్టణ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలతో తరలివచ్చి జలాభిషేకాలు నిర్వహించి తీర్ధప్రసాదాలు స్వీకరించి బొడ్రాయి వార్షికోత్సవం విజయవంతం కావడంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్య క్రమంలో ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, పైడిమర్రి వెంకటనారాయణ, మేదర లలిత, మైసా రమేష్, చందు నాగేశ్వరరావు, వేముల రాముడు, చింతల లింగయ్య, వట్టివేళ్ల రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, తన్నీరు వెంకయ్య, గంధం పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అనంతగిరి, మార్చి 12 ప్రభాతవార్త




మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980-81 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ సుమారు 42 సంవత్సరాల తరవాత కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకుని ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులు కొండపల్లి మురళీధర్‌రావు, బుచ్చిరెడ్డి, ఎస్. వెంకటేశ్వర్లు, దామోదర్‌రెడ్డి, జీఎస్ ప్రసాద్, షేక్ జాని మియాలను ఘనంగా సన్మానించారు. అనంతరం అందరూ కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందం, వీరయ్య., సుగుణ, పద్మజ, కక్కిరేని రాముడు, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, ఐతబోయిన వెంకటేశ్వర్లు, అనంతారపు వెంకటేశ్వర్లు, బొర్రా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు

నడిగూడెం, మార్చి 12 ప్రభాతవార్త

ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు ఈ నెల 15 నుండి ప్రారంభం కానున్న నేపధ్యంలో ప్రశ్నాపత్రాల బండిల్స్ ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరాయి. బి సెట్ ప్రశ్నాపత్రాల బండిల్స్‌ను తీసుకుని స్టేషన్‌లో భద్రపరిచారు. నడిగూడెంలో రెండు పరీక్షా కేంద్రాలను కేటాయించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో పరీక్షలు జరగనున్నాయి. రెండు కేంద్రాల్లో కరివిరాల, మోడల్ స్కూల్ విద్యార్థులతో పాటు ఓ ప్రైవేట్ కళాశాల విద్యార్థులు కూడా పరీక్షలు రాయనున్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్‌లు సిహెచ్. ధనవిజయలక్ష్మి, ఆర్. పిచ్చిరెడ్డి, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు బల్‌భీమ్‌రావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# పశువుల సంతలో దారుణం

కోదాడ రూరల్, మార్చి 12 ప్రభాతవార్త



వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ప్రతి ఆదివారం నిర్వహించే సంతలో అమానుషం చోటు చేసుకుంది. ఆదివారం నిర్వహించిన పశువుల సంతలో అంజి అనే వ్యక్తి లేగ దూడను అమ్మేందుకు సంతకు తీసుకొచ్చాడు. అదే క్రమంగా అక్కడ పశువుల వ్యాపారం చేసుకునే అక్బర్ అనే మరో వ్యక్తి ఆ లేగ దూడను అమ్మాలని అడుగగా రూ. 50 వేలు అయితేఉ అమ్ము తానని చెప్పడంతో రూ. 10 వేలకు అమా ్మలని అతనిపై దౌర్జన్యం చేస్తూ పెద్ద కర్రతో లేగ దూడతో పాటు మరో ఇద ్దరిపై దాడి చేయగా దాడిలో లేగ దూడ చనిపోగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి. దీంతో కోపోద్రిక్తులైన స్థానిక రైతులు సంత గేటుకు తాళం వేసి కోదాడ - హుజూర్‌నగర్ రోడ్డుపై బైటాయించి ధర్నాకు దిగడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని భాదితుడికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# ఆత్మరక్షణకు ఆయుధం కరాటే

కోదాడ టౌన్, మార్చి 12 ప్రభాతవార్త




కరాటేతో శారీరక దృఢత్వం, మానసిక ధైర్యం కలుగుతుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్టూడెంట్స్ కోఫోకాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్టులు, షీల్డ్‌ల ప్రధానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులోల ఆడపిల్లలకు సమాజంలో రక్షణ కరువైందని, తల్లిదండ్రులు తమ పిల్లలకు కరాటే నేర్పించాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కరాటేలో ఉత్తమ శిక్షణ ఇస్తున్న స్టూడెంట్స్ కోఫోకాన్ కరాటే క్లబ్ ఇ న్‌స్ట్రక్టర్ ఆరె మాధవి అభినందనీయురాలన్నారు. కరాటేలో రాణించి కోదాడకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరె మాధవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు నిర్ణయం హర్షణీయం

నడిగూడెం, మార్చి 12 ప్రభాతవార్త

లాకప్ రూమ్‌ల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పోలీస్ స్టేషన్, పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేయడం హర్షణీయమని మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పందిటి క్రాంతికుమార్ అన్నారు. సిబిఐ, ఎన్ఐఎ, ఈడీ వంటి తదితర విచారణ సంస్థల కార్యాలయాల్లోనూ సీసీ కెమెరాలు పెట్టాలని పేర్కొనడం కస్టడీలో నిందితులపై హింసను అరికట్టేందుకు సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు ఆడియో రికార్డింగ్ చేయాలని సూచించడం హర్షణీయమన్నారు. నిర్ణీత సమయంలో కెమెరాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను సుప్రీం కోర్టు ఆదేశించిందన్నారు. విచారణ సమయంలో మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా తరుచు సీసీ టివి ఫుటేజి చెకింగ్ చేయాలని సూచించడం సమంజసమన్నారు. ఇంటరాగేషన్ ఏరియాలో కెమెరాల ఏర్పాటుకు 2018లో ఆదేశాలు జారీ చేసినప్పటికీ అమలు చేయకపోవడం పట్ల సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందన్నారు.

# బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి

మునగాల, మార్చి 12 ప్రభాతవార్త




ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలని రేపాల ఎంపిటిసి సోమపంగు మోహన్ డిమాండ్ చేశారు. బండి సంజయ్ గోవు మూత్రంతో నోటిని శుద్ధి చేసుకోవాలని, ఆదివారం గవర్నర్ ఆఫీస్ ముందు నిరసన వ ్యక్తం చేశారు. బండి సంజయ్‌పై మహిళా కమీషన్ వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

## సూర్యోదయ వాకర్స్ అసోసియేషన్

### నూతన అధ్యక్షులుగా దాసి సంతోష్

**ఆలేరు, మార్చి 12, ప్రభాతవార్త:**



సూర్యోదయ వాకార్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా దాసి సంతోష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ఎన్నికల అధికారిగా పూల నాగయ్య అధ్యక్షతన, జరిగిన నూతన కమిటీ ప్రధాన కార్యదర్శిగా పంతంకృష్ణ, ఉపాధ్యక్షులుగా మొరిగాడి మల్లేష్, ముదిగొండ శ్రీకాంత్, కార్యదర్శిగా బందులు సుభాష్, కోశాదికారిగా ఆలేటి చంద్రమౌళి, పుప్పాల బీరప్ప, ఆర్గనైజేషన్ సెక్రటరీగా సుంకరి సుజన కుమార్, రవికుమార్, సలహదారులుగా మంగ నర్సింలు, పుట్ట మల్లేష్, పూల శ్రవణ్‌కుమార్, పత్తి వెంకటేశ్, గడసంతల మధుసుదన్, తునికి దశరథ, గౌరవ అద్యక్షులుగా గాజుల రామచంద్రయ్య, మదాను జోసేఫ్, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సంద ర్భంగా అధ్యక్షులు దాసి సంతోష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన వారి అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

## గ్రామాల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**తుంగతుర్తి, మార్చి 12, ప్రభాతవార్త:**



గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని టీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కిషోర్‌కుమార్ గ్రామంలో ఆదేశంతో మండల పరిషత్ నిధులు 15 ఫైనాన్స్ నుండి మూడు లక్షల రూపాయలు సైడ్ డ్రైనేజీ కోసం మంజూరు చేయగా అన్నారం ఎస్సీ కాలనీలో శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి పేరుతో నిధులు వెచ్చించడంతో గ్రామాల స్వరూపం పూర్తిగా మారిపోయిందని అన్నారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న స్థానిక శాసనసభ్యుడిని మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మిట్ట గడుపుల అనూక్, స్థానిక ఎంపీటీసీ వంటల కృష్ణ, తన్నీరు యాదగిరి, ఏటేరుగు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థులకు శారదా సేవా నిధి ట్రస్టు చేయూత

**తుంగతుర్తి, మార్చి 12, ప్రభాతవార్త:**



ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు శారద సేవ నుంచి ట్రస్ట్ బాసటగా నిలవడం అభినందనీయంమని వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామపంచాయితీ కార్యాలయంలో శారద సేవ నిధి ట్రస్టు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో పదవ తరగతి, ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు పరీక్ష కిట్లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాల కోసం చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నకిరేకంటి విజయ్, శారదా సేవ నిధి ట్రస్ట్ అధ్యక్షులు అక్కినపల్లి శ్రీను, ప్రధాన కార్యదర్శి ఉప్పుల లింగయ్య, కోశాదికారి రెడ్డబోయిన నాగరాజు, సభ్యులు కమలాకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నంద్యాల దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**పెన్‌పహాడ్, మార్చి 12, ప్రభాతవార్త:**



ఆదివారం సూర్యాపేట పట్టణ కేంద్రం 4వ వార్డు ఖాశింపేట బేతెస్థ ప్రార్థన మందిరం నందు బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు నంద్యాల దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టారు. అనంతరం వారి ఆరోగ్యం కొరకు చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బీషన్ డా. దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ వారి మంచితనము వలననే, ఇటీవల కాలంలో దేవుని దయవలన గుండె ఆపరేషన్ సక్సెస్ అయి ప్రాణాలతో బయట పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లంపట్ల ఇజ్రాయేల్, ఆదిమల్ల, బాబు, సుధాకర్, మామిడి ఉపేందర్, మహేస్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ పథకంను సద్వినియోగం చేసుకోవాలి: బోట్ల సంపత్

**ఆలేరు, మార్చి 12, ప్రభాతవార్త:**



నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ నాయకులు సంఘమిత్ర సేవా సమితి అధ్యక్షులు బోట్ల సంపత్ అన్నారు. ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆన్లైన్ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద కుటుంబా లకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంతో ప్రవేశ పెట్టారని తెలిపారు. ప్రజలు అందరూ ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**అర్వపల్లి, మార్చి 12, ప్రభాతవార్త:**



జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మామిడి లింగయ్య భార్య మామిడి వీరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం బీఆర్ఎస్ నాయకులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాలులర్పించారు. అనంతరం 5016 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ మామిడి సత్యనారాయణ, గ్రామ ఉపసర్పంచ్ వల్లాల రమేష్, మండల నాయకులు తాటిపాముల జలందర్, బోయపల్లి వీర సోములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జన్మదిన వేడుకలు

**ఆలేరు, మార్చి 12, ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణ కేంద్రానాకి చెందిన ఆలేరు బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ 52వ జన్మదిన వేడుకలు స్థానిక కేంద్రంలో కమలమ్మ జనార్ధన ఫంక్షన్ హాల్‌లో ఆదివారం న కేక్ కట్ శాలువాలతో సత్కరించి అంరగరంగ వైభవంగా నిర్వహించారు.

## పేదలకు సైకిళ్ల పంపిణీ

**పెన్‌పహాడ్, మార్చి 12, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మాచారం గ్రామంలో రాజేష్ యువసేన ఆధ్వర్యంలో కూలి పనులు చేసుకొని 5గురు పేదలకు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులైన దాతలు ముదిరెడ్డి రాజేష్‌రెడ్డి, ముదిరెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా 30 వేల విలువ గల రెండవ విడత సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమ కష్టాన్ని గుర్తించి తమకి చేయూతను అందిస్తున్న పెద్దలకి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగు నాయక్, ఉపసర్పంచ్ నాగయ్యానాయక్, మాజీ ఎంపీటీసీ పల్లె సువర్ణ, సైదులు, బొమ్మకంటి లింగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ రామ్మోహన్ శర్మ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామానికి చెందిన బత్తిని బాలయ్య గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ 2 రోజుల క్రితం మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతి తెలిపి సర్పంచ్ వెన్నకూచి రామ్మోహన్ శర్మ రూ.5వేల, సుద్దాల దక్షిణ మూర్తి రూ.5వేలు మృతుని కుటుంబానికి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎరుకల స్వామి, గంధం నాగరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినిలకు సైకిళ్లు అందజేసిన

### .... సర్పంచ్ ధనలక్ష్మి బాలనారాయణగౌడ్

**దేవరకొండ,మార్చి12,ప్రభాతవార్త:**



తెలిసినవారికి సాయం చేయడం మంచితనం, తెలియని వారికి సాయ పడటం మానవత్వం. పేద విద్యార్థినిల ఇబ్బందులు చూసి మానవత్వంతో తమ సొంత ఖర్చులతో సైకిళ్లను అందజేశారు తాటికోల్ గ్రామ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మి బాలనారాయణ గౌడ్.ఆదివారం మండల పరిధిలోని తాటికోల్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న నోముల స్వాతి, గొడుగు రేణుక , గొడుగు అఖిలలు చింతబావి గ్రామంనుండి 3కిలో మీటర్లమేర పాఠశాలకు నడుచుకుంటూ వెళుతూ ఉండటంతో , వారి ఇబ్బందులకు గుర్తించిన సర్పంచ్ జూలూరి ధనలక్ష్మి బాలనారాయణ గౌడ్ విద్యార్థిలకు ఒక్కో సైకిల్‌కు 5వేల 8వందల రూపాయల చొప్పున 3సైకిళ్లకు 17,400రూపాయలతో సైకిళ్లను కొనుగోలు చేసి మాజి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా బాలునాయక్ సర్పంచ్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఎరుకల అశోక్ గౌడ్, పల్స కొండయ్య, ఎరుకల బాలరాజు, హనుమంతు,మధు, పలస ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

## యువత స్వశక్తితో ఆర్థికాభివృద్ధిసాధించాలి

### : జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్

**అర్వపల్లి, మార్చి 12, ప్రభాతవార్త:**



యువత స్వశక్తితో ఆర్థికాభివృద్ధి సాదించాలని జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా బైక్ మెకానిక్, శ్రీ శివశక్తి ఇంజనీరింగ్ వర్క్స్ షాపులను ఆయన ప్రారంబించారు.

## మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

**-తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరి గౌరీ శంకర్**

మోత్కూరు, ప్రభాతవార్త :



ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకుని విశ్వ బ్రహ్మణ సేవా సమితి నల్లగొండ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో వివిధ రంగాలలో రాణించిన 48 మంది విశ్వబ్రహ్మణ మహిళలకు జిల్లా కేంద్రంలోని విశ్వకర్మ భవన్ విశిష్ట సేవా పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన మహిళలు, మోత్కూరు సుజాత, చేపూరి సరస్వతి, సూరోజు జ్యోతి, కాంబోజు జ్యోతి, సూరోజు యాదలక్ష్మిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఇప్పటికే మహిళలు అన్నిరంగాలలో ఉన్నారని, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకొని కుటీర పరిశ్రమల నుంచి పెద్ద పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి ఎంతో మందికి బృతి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ దాసోజు పద్మావతి, ప్రధాన వక్తలుగా వ్యవహరించారు. విశ్వబ్రహ్మణ సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శులు దాసోజు శ్రీనివాస్, పెందోట సోము, ప్రచార కార్యదర్శి బొడ్డుపల్లి రామకృష్ణ, కోశాధికారి పర్వతం నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని పవీల్యాన్‌పురం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల 7వ తరగతి 1992-93 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి నేతృత్వంలో ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 30 సంవత్సరాల క్రితం ఒకే పాఠశాలలో చదువుకొన్న మిత్రులు కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను నెమర వేసుకొని, ఎవరెవరు ఏ పనుల్లో స్థిర పడ్డారో తెలుసుకొని సంతోషాన్ని వ్యక్త పరిచి, అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పైళ్ల మల్లారెడ్డి, విజయ కుమార్, కృష్ణస్వామి, శ్రీశైలం రెడ్డి, శ్రీనివాస్, జ్యోతి, వినోద్, అలివేలు, మంగమ్మ, రుక్కు బాయి, మంజుల, ప్రేమలత, మాధవి, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## గొపరాజుపల్లిలో అభయ ఆంజనేయస్వామి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవం

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని గొపరాజుపల్లిలోని అభయ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చందనోత్సవం, అష్టోత్తర ప్రతి పూజా కార్యక్రమాలను భక్తుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీసర్ల ఉపేంద్ర, సత్తిరెడ్డి, ఎంపీటీసీ నీలం లలిత, బాబారావ్, ఉపసర్పంచ్ ఎనుగుల ఐలయ్య, చిల్లర స్వామి, వనం జనార్ధన్, మహేశ్వరం, శశిధర్, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికోత్సవాలలో రంగస్థల కార్యక్రమాలను నిర్వహించడం హర్షణీయం

**-రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి**

మోత్కూరు, ప్రభాతవార్త :



శ్రీ రామలింగేశ్వరస్వామి కళ్యాణోత్సవాలలో భాగంగా 6వ రోజు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయకమిటీ, శ్రీ విజయభారతి కళానాట్య మండలి(సురభి) సంయుక్త ఆధ్వర్యంలో సత్యహరిశ్చంద్ర పౌరాణిక నాటకం ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో జ్యోతిప్రజ్వలను గావించిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మికోత్సవాలలో రంగస్థల కార్యక్రమాలను నిర్వహించడం హర్షణీయమని, ఈ సాంప్రదాయం అందరికీ అనుసరణీయమని తెలుపుతూ మరుగున పడుతోన్న రంగస్థలాన్ని సమాజానికి పునఃపరిచయం చేస్తూ రంగస్థల కళాకారులను ఆదరించవలసిన సామాజిక బాధ్యతను గుర్తుచేశారు. ఆలయ కమిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు పురపాలిక ఛైర్‌పర్సన్ సావిత్రీమేఘారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకయ్య, ఆలయ కమిటీ ఛైర్మన్ గుండగని రామచంద్రు, విజయభారతి, నిర్వాహకులు ఉపేందర్, భారస నాయకులు గోరుపల్లి సంతోష్‌రెడ్డి, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఆలయకమిటీ బాధ్యులు కారుపోతుల వెంకన్న, బయ్యనిరాజు, బీసు యాదగిరి, బుర్ర యాదయ్య, ఉయ్యాల అంజయ్య, దేవినేని అరవింద రాయుడు, కోమటి మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల కొనుగోలులో అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**- సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో వాహనాల కొనుగోలులో అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ డిమాండ్ చేశారు. లేని వాహనాలను ఉన్నట్లుగా చూపుతూ దాదాపు కోటి యాభై లక్షల రూపాయల ప్రజా ధనాన్ని దోచుక ఒవడం చూస్తుంటే కార్పొరేషన్ ఎంతటి అవినీతిలో కూరుకుపోయిందో తెలుస్తుందని అన్నారు. గతంలో కూడా ఇలాగే లేనివి ఉన్నట్లుగా సృష్టించి లక్షల రూపాయల బిల్లులు స్వాహా చేశారని, గౌతమీనగర్‌లో తడి, పొడి చెత్తను వేరు చేసే కంపాక్టర్ యంత్రాల కోసం షెడ్ లేకుండానే నిర్మించి నట్లుగా బిల్లులు స్వాహా చేశారని, లేని రోడ్డును వేశామని నమ్మించారని, శ్రీనగర్ కాలనీలోని సాయి లీలా వెనుక డ్రైనేజీ నిర్మించకుండానే నిర్మించినట్లు బిల్లులు పెట్టి నిధులు మంజూరు చేసుకొని పంచుకున్నారని ఆయన ఆరోపించారు. రామగుండం మున్సి పల్ కార్పొరేషన్‌లో అవినీతి ఇందు కలదు అందులేదు అని సందేహం వలదు ఎందెందుకు వెతికినా అందందు గలదు అన్న విధంగా ఉందని ఆయన ఆరోపించారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన మున్సిపల్ కార్పొరేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పక్షాన డిమాండ్ చేశారు.

## మురళీకృష్ణ ఆలయంలో సత్సంగము

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని శ్రీ మురళీకృష్ణ ఆలయంలో ఆదివారం సత్సంగ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు భజన, కీర్తనలు ఆలపించారు. అలాగే అంత ర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా వైద్యురాలు దొంతుల రజనీ శ్రీనివాస్‌లకు సత్సంగము తరపున శాలువతో సత్కరించారు. ఇందులో పి.కిషన్, గంప శ్రీనివాస్, చౌదరపు రాజేందర్, డి.మల్లేశ్వరి, డి.శశికళ, డి.వసంత, శంకరమ్మ పాల్గొన్నారు.

## చోరీకి గురయిన బైక్ లభ్యం

దేవరకొండ,మార్చి12,ప్రభాతవార్త:



దేవరకొండ పట్టణంలో ఎక్కడ ద్విచక్రవాహనాలు పార్కు చేయాలన్నా వాహనదారులు భయపడుతున్నారు. పలుచోట్ల పార్కింగ్ చేసి తమ పనుల నిమిత్తం తిరిగి వచ్చేసరికి వాహనాలు చోరీకి గురవుతున్నాయి. మార్చి 2వ తేదీన చందంపేట మండలానికి చెందిన ఓ పత్రికావిలేకరి దేవరకొండ పట్టణానికి తమ పనుల నిమిత్తం వచ్చి స్థానిక ఎంపిడివో కార్యాలయం ఆవరణలో తన ద్విచక్రవాహనాన్ని పార్కు చేసి వెళ్లగా తిరిగి వచ్చేసరికి బైక్ కనిపించలేదు ఇదే విషయంపై పోలీస్ స్టేషన్‌లో బాధితుడుకంప్లైంట్ ఇచ్చారు. విష్ణు కాంప్లెక్స్‌లో బ్యాంకు పనుల నిమిత్తం వచ్చే ఖాతాదారులు సెల్లార్‌లో బైక్‌లు పార్కింగ్ చేయడంతో బ్యాటరీలు చోరీకి గురవుతున్నట్లు విషయం తెలియడంతో బాధితుడు వంకునావత్ సుభాష్ అక్కడికి వెళ్లి చూడగా చోరీకి గురైన తన బైక్ కనిపించింది. కాగా బైక్‌కు సంబందించిన కొన్ని వస్తువులు , నెంబర్ ప్లేట్ అపహరణకు గురయినట్లు తెలిపారు. అనంతరం తనబైకే అని నిర్ధారణ చేసుకుని తీసుకున్నాడు.

## సిఎం కెసిఆర్ పాలనలో కవులు, రచయితలు, కళాకారులకు పెరిగిన ఆదరణ

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సిఎం కెసిఆర్ పాలనలో కవులు, రచయితలు, కళాకారులకు ఆదరణ పెరిగిందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన వసుంధర విజ్ఞాన వికాస మండలి త్రి దశాబ్ది ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కవులు, రచయితలు, కళాకారుల పాత్ర గణనీయమైనదని ప్రశంసించారు. నేడు సమాజంలోని యువతలో పెడు ధోరణులు పెచ్చు మీరిపోతున్నాయని, సమాజంలో మార్పు తీసుకు రావడానికి కవులు, రచయితలు, కళాకారులు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకొని జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణ ప్రాంతానికి పేరు తీసుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మధూకర్ వైద్యులతోపాటు కవులు, రచయితలు, సంస్థ సభ్యులు నాలేశ్వరం శంకరం, పత్తిపాక మోహన్, కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి, బైస దేవదాస్, వెల్దండి శ్రీధర్, దైవజ్ఞ శర్మ, చదువు వెంకట రెడ్డి, కట్కూరి శంకర్, సా వమి రెడ్డి, మౌనశ్రీ మల్లిక్ కందుకూరి శ్రీరాములు తదితరులున్నారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను ఆత్మీయంగా సన్మానించారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ముథోల్, ప్రభాతవార్త :

గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని ముథోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ముథోల్ మండల కేంద్రంలోని సాయిమాధవ్ నగర్‌లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో మంజూరైన నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ముథోల్ గ్రామ అభివృద్ధికి రూ.కోటి 40 లక్షల నిధులతు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి పాటుపడుతుందని వెల్లడించారు. సంక్షేమ రంగంలో దేశంలోని రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని వెల్లడించారు. ఇతర రాష్ట్రాలు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అనుసరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంటాపూర్ రాజేందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అఫ్రోజ్‌ఖాన్, మాజీ పిఏసిఎస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు మక్సూం ఖలీద్, మున్నూరుకాపు సంఘం తాలూకా అధ్యక్షుడు రోల్ల రమేష్, మాజీ ఎంపిటిసి పోతన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధం : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

## రేవంత్‌రెడ్డి ఒళ్లు దగ్గరపెట్టుకొని మాట్లాడాలి

కోరుట్ల, ప్రభాతవార్త

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కోరుట్లలో హాత్ సే హాత్ జోడో యాత్రలో తనపై అర్థరహిత ఆరోపణలు చేశారని, ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల శాసన సభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి తనపై తన కుటుంబ సభ్యులపై ఇష్టానుసారంగా మాట్లాడారని, రేవంత్‌రెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలన్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని తాను ఎమ్మెల్యేగా గెలిచి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలు నాకు రెండు కళ్లలాంటివని, రెండు ప్రాంతాల మధ్య విద్వేశాలు పెట్టే విధంగా మాట్లాడడం సబబు కాదన్నారు. కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో వంద పడకల ఆసుపత్రిలు, బస్తీ దవాఖానాలు, డయాలాసిస్ సెంటర్‌లు ఏర్పాటు చేశామని, మినీ ట్యాంక్ బండ్, రహదారుల ఆధునీకరణకు కృషి చేశామన్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వ్యవసాయినికి సాగు నీటిని, ఇంటింటికి మిషన్‌భగీరథ ద్వారా తాగునీటి అందిస్తున్నామన్నారు. అన్ని వర్గాల సంక్షేమ కోసం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాల వినియోగంలో కోరుట్ల నియోజకవర్గం ముందుందన్నారు. స్వంత భూమి కలిగిన 5వందల మందికి ఇళ్ల నిర్మాణం కోసం రూ.



3లక్షలు, 11వందల మందికి దళితబంధు, 3వేల మందికి డబులబెడ్‌లు అందించేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ఓటుకు నోటు కేసులో జైలు జీవితం అనుభవించిన నీకు నాపై ఆరోపణలు చేసే హకు 2 లేదన్నారు. శాసనమండలి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడితే ముఖ్యమంత్రి కేసీఆర్ తనను పార్టీ నుండి తొలగించేవాడని, ఎమ్మెల్యే టికెట్టు ఇచ్చి మరి గెలుపించారన్నారు. ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు వేసి డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఉరి వేసుకుంటానన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ అధినేత ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. తమ పార్టీలో గ్రూప్ రాజకీయాలు లేవని, కాంగ్రెస్ పార్టీలోనే నలుగురు వ్యక్తులు టికెట్టు కోసం పోటీపడుతునా న్నరన్నారు. ఎమ్మెల్సీ కవితపై బీజేపీ పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని, కవితకు క్షమాపణ చేప్పాలన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీ, కా ంగ్రెస్ నాయకులు తనను కించపరిచే బూటకపు మాటలు, పిచ్చికూతలు కూస్తే నియోజకవర్గంలోని తిరగనీయమని హెచ్చరించారు.

### కంటి పరీక్షలు చేయించుకోవాలి : జడ్పీచైర్మన్ దావ వసంత

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తాము చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా జడ్పీ చైర్మెన్ దావ వసంత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ జగిత్యాల జిల్లాలో హాత్ సే హాత్ జోడో యాత్రలో తాము అభివృద్ధి చేసిన రహదారుల్లోనే పాదయాత్ర చేపట్టారని, ఆ రోడ్లను చూసైనే జగిత్యాల జిల్లా అభివృద్ధి ఏ విధంగా ఉందో తెలుస్తుందన్నారు. రేవంత్‌రెడ్డికి కళ్ళ సరిగా కనబడడం లేదని, కంటి వెలుగు పరీక్షలు నిర్వహించుకునే అద్దాలు అందజేస్తామని, ఆ అద్దాలతో అభివృద్ధిని చూడాలన్నారు. జగిత్యాలలో మంత్రిగా ఉన్న జీవన్‌రెడ్డి జగిత్యాల జిల్లాకు ఏం చేశారని, కేసీఆర్ జగిత్యాల మెడికల్ కళాశాల అందజేశారన్నారు. విమర్శలు చేయడం తేలికని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమన్నారు. జగిత్యాల జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, విమర్శలు చేయడం మానుకోవాలని, లేని పక్షంలోప్రజలే సరైన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఎంపీపీ తోట నారాయణ, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, బీఆర్‌ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు అన్నం

# సిఎం కెసిఆర్ పాలనలో కవులు, రచయితలు, కళాకారులకు పెరిగిన ఆదరణ

## - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సిఎం కెసిఆర్ పాలనలో కవులు, రచయితలు, కళాకారులకు ఆదరణ పెరిగిందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన వసుంధర విజ్ఞాన వికాస మండలి త్రి దశాబ్ది ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కవులు, రచయితలు, కళాకారుల పాత్ర గణనీయమైందని ప్రశంసించారు. నేడు సమాజంలోని యువతలో పెడు ధోరణులు పెచ్చు మీరిపోతున్నాయని, సమాజంలో మార్పు తీసుకు రావడానికి కవులు, రచయితలు, కళాకారులు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకొని జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణ ప్రాంతానికి పేరు తీసుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మధుకర్ వైద్యులతోపాటు కవులు, రచయితలు, సంస్థ సభ్యులు నాలేశ్వరం శంకరం, పత్తిపాక మోహన్, కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి, బైస దేవదాస్, వెల్దండి శ్రీధర్, దైవజ్ఞ శర్మ, చదువు వెంకట రెడ్డి, కట్కూరి శంకర్, సా వమి రెడ్డి, మౌనశ్రీ మల్లిక్ కందుకూరి శ్రీరాములు తదితరులున్నారు. అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యేను ఆత్మీయంగా సన్మానించారు.

# ఎన్నికల నిర్వహణపై నేడు సమావేశం

పాలకుర్తి, ప్రభాతవార్త.

కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నిర్వహణకు సంబంధించి యాజమాన్యం సోమవారం సమావేశాన్ని నిర్వహించనుంది. గత రెండు రోజుల క్రితమే కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సంగం రెడ్డి గోవింద రావు సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఔత్సాహికులంతా సమావేశానికి హాజరు కావాలని ఆయన నోటీసు బోర్డు వేశారు. ఇందులో భాగంగానే ఆయన ఛాంబర్‌లో నేడు మూడున్నర గంటలకు సమావేశం జరుగనుంది. ఈ సమావేశానికి బయ్యపు మనోహర్ రెడ్డి, ఇంజపురి నవీన్, దాడి మహేష్, తంగెడ అనిల్ రావుతోపాటు పలువురు ఔత్సాహికులు హాజరయ్యే అవకాశాలున్నాయి. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి గుర్తింపు కార్మిక సంఘానికి ఎన్నికలు జరగడం ఆనవాయితీ. నేటి సమావేశంలో ఈ ఎన్నికల షెడ్యూల్‌తోపాటు ఇతర అంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు.

# జిల్లా ఆర్యవైశ్య కార్యవర్గ సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీవాసవీ కళ్యాణ భవనంలో జిల్లా ఆర్యవైశ్య కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొత్త సురేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి జిల్లా సంఘం పాటుపడాలని, నూతన సభ్యులకు నియామకపత్రాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త సుధీర్, అల్లాడి ప్రవీణ్, పడిగెల శ్రీనివాస్, అల్లాడి మహేష్, మేడి కిషన్, శ్రీహరి, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మిక కాలనీలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలి

## - సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ఆర్జీ 1 ఏరియా బిఎంఎస్ ముఖ్య కార్య కర్తల సమావేశం రామగుండం రీజియన్ పారిశ్రామిక ప్రాంతంలో నివసిస్తున్న సింగరేణి కార్మికులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని గత రెండు సంవత్సరాల నుంచి అనేక ఆందోళన, నిరసన, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వ హించామని, సింగరేణి యాజమాన్యం యుద్ధ ప్రాతిపదికన స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిండు గోదావరి అని ప్రగల్భాలు పలికిన



ప్రజాప్రతినిధులు, శాసన సభ్యులు, మంత్రులు, స్టోరేజ్ వాటర్ మూలంగా స్థానిక పరిశ్రమలు, డ్రైనేజీ వాటర్ గోదావరిలో కలుస్తూ ఈ ప్రాంత ప్రజలు వాటిని సేవించడం వలన అనేక రోగాలకు గురవుతున్నారని ఆరోపించారు. సుమారు 50 కోట్ల రూపాయలతో యుద్ధ ప్రాతిపదికన రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ రేషన్ వాటర్ ప్లాంట్ వెంటనే ఏర్పాటు చేసి తక్షణమే సింగరేణి కార్మిక కాలనీలకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. అనంతరం ఆకుల కోటేష్ ఆధ్వర్యంలో యూని యన్‌లో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు వై.సారంగపాణి, ఆకుల హరీష్, సాయవేణి సతీష్, మాదాసు రవీందర్, పెంచాల వెంకటస్వామి, ఫిట్ కార్యదర్శులు తాళ్ల లక్ష్మయ్య, పల్లె శ్రీనివాస్, బోడకుంట్ల రాజేషం, గుండబోయిన భూమయ్య, లక్ష్మణ్, బానోతు రంజిత్, అరుణ్, విద్యా సాగర్ తదితరులున్నారు.

# కన్నుల పండుగగా పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ చంద్రబాబు కాలనీలో గత మూడు రోజులుగా జరుగుతున్న బొడ్రాయి విగ్రహాల ప్రతిష్టాపనలో భాగంగా చివరి రోజు ఆదివారం పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. పోచమ్మ తల్లి దేవాలయం వద్ద బ్రహ్మాండంగా వందలాది మంది మహిళలు బోనాలతో విచ్చేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించి, చంద్రబాబు కాలనీ, సాయి కాలనీ, ఆర్టీసీ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, బృందావన కాలనీలకు చెందిన వందలాది మంది మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని మంగళ హారతులతో పిల్లాపాపలతో ఊరేగింపుగా వచ్చి పోచమ్మ దేవాలయం వద్దకు చేరుకున్నారు. ఉదయం బోనాలను మహిళలు పెద్ద మొత్తంలో పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. నాలుగు రోజుల పాటు బొడ్రాయి స్థాపన నుంచి పోచమ్మ మొక్కులు చెల్లించే వరకు ఆర్థిక ంగా సేవా దృక్పథంగా సహకరించిన ప్రముఖులందరికీ కమిటీ నాయకత్వం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు రంగు రాయమల్లు, అన్నారపు సంపత్ రెడ్డి, బర్ల రవీందర్, మహేందర్ రెడ్డి, జగదీష్ ఆచారి, తాటి సదానందం, మధూకర్, పొన్నం శివ కుమార్, బొడ్డు స్వామి, శివ, నీలం బిక్షపతి, పెద్దింటి మల్లేష్, కాలనీవాసులు పారుపల్లి రాజలింగం, శ్రీనివాస్, వేణు, శంకర్, రాజమల్లు తదితరులున్నారు.



# రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత సాధించాలి

**-రక్షణే ప్రథమం, రక్షణే ఎల్లప్పుడూ**

**-సింగరేణి డైరెక్టర్(ప్రాజెక్ట్సు అండ్ ప్లానింగ్) వెంకటేశ్వర రెడ్డి**

**-ఏరియా అధికారులతో సమీక్షా సమావేశం**

నస్పూర్, ప్రభాతవార్త






ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత సాధించాలని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్సు అండ్ ప్లానింగ్) వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో డైరెక్టర్(ప్రాజెక్ట్సు అండ్ ప్లానింగ్) వెంకటేశ్వర రెడ్డి, జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని భూగర్భ గనులలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో సాధించాల్సిన ఉత్పత్తి లక్ష్యాలు, భూగర్భ గనులలో ఖర్చులను తగ్గించుకోవాల్సిన ఆవశ్యకత పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న అన్ని భూగర్భ గనులు ఉత్పత్తి వ్యయాలు తగ్గించుకొని, లాభాలను సాధించడానికి తగిన ప్రణాళికలు రూపొందిం చుకోవాలన్నారు. రోజువారీ ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తూ, బొగ్గు రవాణాను చేయాలన్నారు. ఏరియాలోని గనుల పురోగతిని ఏజెంట్లు, మేనేజర్లతో చర్చించారు. రక్షణే ప్రథమం, రక్షణే ఎల్లప్పుడూ అనే నినాదంతో ముందుకు వెళ్లాలని సూచించారు. సమీక్ష సమావేశం అనంతరం డైరెక్టర్(ప్రాజెక్ట్స అండ్ ప్లానింగ్) వెంకటేశ్వర రెడ్డి, జనరల్ మేనేజర్ బి. సంజీవవ రెడ్డి శ్రీరాంపూర్ ఉపరితల గనిలో ఓబి కాంట్రాక్టు కంపెనీలు గౌరవ్, చల్ల రఘుపతి రెడ్డి వారికి రోజువారి ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలని సూచించారు. ఓబి ఎంత ఎక్కువ తీస్తే అంత ఎక్కువ బొగ్గు తీయడానికి అవకాశం ఉంటుందని, ఓబి ఎక్కువ తీయాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలు సాధనలో తమ వంతు భూమిక పోషించాలని, రాబోయే ఆర్థిక సంవత్సరంలో సంస్థ పురోగతికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్లు గోపాల్ సింగ్, ఏవీ రెడ్డి, సత్యనారాయణ, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్టు ఆఫిసర్ పురుషోత్తమ, మేనేజర్ జె. సుధీర్, డిజియం(ఐఈడి) కె.చిరంజీవులు, ప్రాజెక్టు ఇంజనీరు చంద్రశేఖర్, అన్ని గనుల మేనేజర్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదివి అత్యుత్తమ పలితాలు సాధించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



జిల్లాలోని విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో చదివి వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.మధుసుదన్ నాయక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, సాయి కుంటలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర వసతిగృహం, షెడ్యూల్ కులముల బాలుర వసతిగృహాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడారు. వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడారు. వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థినీ, విద్యార్థులు పట్టుదలతో చదవాలని, ఫలితాలలో జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, మొదటి గృహాలలో చదువుతున్న విద్యార్థులు అ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పై చదువులు అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థిని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి అనారోగ్యనికి గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వసతి గృహంలోని విద్యార్థుల గదులు, పరిసరాలు, వంటశాలలు, మూత్రశాలలు పరిశుభ్రంగా ఉండే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులాల కళాశాల వసతి గృహంలో నెలకొన్న అపరిశుభ్ర పరిస్థితులపై సంబంధిత వసతి గృహ వార్డెన్ సిహెచ్ కుమార స్వామికి షోకాస్ నోటీస్ జారీ చేయాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పి. రవీందర్ రెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంఓల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి. సుమతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి గురుకుల సీఓఈలో ఘనంగా ఫేర్వెల్ డే

**-ముఖ్య అతిథిగా హాజరైన రూరల్ సీఐ కె.రాజ్‌కుమార్ గౌడ్**

**-ముఖ్య అతిథుల చేతుల మీదుగా టాపర్స్‌కు పురస్కారాలు**

బెల్లంపల్లి, ప్రభాతవార్త





తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలేన్సీ సీఓఈ బెల్లంపల్లిలో శనివారం రాత్రి కళాశాలలో ప్రిన్సిపాల్ ఐనాల సైదులు అధ్యక్షతన 10వ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఘంగ్గా ఫేర్వెల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి రూరల్ సిఐ కె.రాజ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్వేచ్ఛగా ప్రశాంతంగా ఆలోచిస్తూ పరీక్షకు హాజరైతే చదివిన ప్రతి అంశం పరీక్ష హాల్‌లో గుర్తుకు వసుందన్నారు. ఇప్పటివరకు ఉన్నత విద్యావకాశలు పొం దిన విద్యార్థుల గురించి విని ఆశ్చర్య పడ్డానని ప్రత్యేక ప్రణాళికతో ముందు కెళ్తున్న సిఓఈ సాధిస్తున్న విజ యాలు విద్యావ్యవస్థకు తమానికంగా ఉన్నాయని మీరుకూడా అదే ఒరవడిలో నడవాలని సూచిం చారు. దేశంలోనే ఉత్తమమైన యూనివర్సిటీల్లో సీట్లు సాధించడం ఇక్కడి బోధనా సిబ్బంది డెడికెషన్, కమిట్ మెంట్, త్యాగానికి నిలువెత్తు నిదర్శన మన్నారు. అందరి సేవలను తగిన విధంగా విద్యార్థులు ఉపయోగించుకొని ఎదగాలన్నారు. అదేవిధంగా ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన తాళ్ల గురజాల ఎస్సై రాజశేఖర్ బాలికల గురుకుల ప్రిన్సిపల్ సందారాజ స్వరూప, చంద్రవెల్లి పీజిహెచ్ఎం దుర్గం శ్రీనివాస్, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు దాగం మహేష్‌లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉత్తమ క్రమశిక్షణతో విద్యార్థులు సాధిస్తు ఉన్నత విద్యా అవకాశాల పట్ల తల్లిదండ్రులు సగర్వంగా చెప్పుకునేలా ఉండడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె.రాజ్ కుమార్, జెవిపి దాసం అజిత, పేరెంట్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దాగం మహేష్, రేణికుంట్ల శంకర్, పెరుగు తిరుపతి, నగేష్ గౌడ్, ఇప్ప రవి, జమ్మి శ్రీనివాస్, ఉపాధ్యాయులు కొత్రంగి గణపతి, కట్ల రవీందర్, నడిగోటి రాకేష్ కుమార్, గోదారి రాజశేఖర్, మిట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపిపి రామేశ్వర్‌రెడ్డి

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

నిర్మల్ రూరల్ అనంతపేట్ గ్రామంలోని సీసీ రోడ్డు పనులను నిర్మల్ మండల ఎంపిపి కొరిపెల్లి రామేశ్వర్‌రెడ్డి ఆదివారంరోజు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమలో గ్రామ సర్పంచ్ నేరెళ్ల విజయ అశోక్, ఎంపిటిసి విలాస్, సాయన్న, డిసిసిబి డైరెక్టర్ కోట గంగాధర్, దాసరి పంతులు, నిర్మల్ మండల సోషల్ మీడియా హరీష్, కుంటాల శ్రీనివాస్, వార్డుమెంబర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయంలోనే అభివృద్ధి, సంక్షేమానికి బీజం

**-డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ**

నస్పూర్, ప్రభాతవార్త



కాంగ్రెస్ హయాం లోనే అభివృద్ధి, సంక్షే మానికి బీజం పడిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. ఆది వారం హాత్ సే హాత్ జోడో యాత్ర లో భాగంగా నస్పూర్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో సురేఖ ఇంటింటికి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను సురేఖ దృష్టికి తీసుకువచ్చారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ ప్రజలకు మంచి రోజులు వస్తాయని సురేఖ భోరసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ పట్టణ అధ్యక్షుడు బండారి సుధాకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సురిమిల్ల వేణు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తాళ్ల సంపత్ రెడ్డి, 13వ వార్డు ఇంచార్జ్ దొమ్మటి కిరణ్, పట్టణ కార్యదర్శి దారవేణి తిరుపతి, నాయకులు రామ్మూర్తి, దేవేందర్, రజిత, సునిత, రాజేశ్వరి, కళావతి, సింగరేణి రిటైర్డ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గత 8 ఏళ్లుగా జిల్లా ఫస్ట్ ఎన్ఎమ్ఎమ్ఎస్ ఫలితాల్లో కిష్టాపూర్ పాఠశాల ఘనత

జన్నారం, ప్రభాతవార్త

ప్రతి సంవత్సరం నవంబర్ లేదా డిసెంబర్ నెలలో నిర్వహించే



ఎన్ఎమ్ఎమ్ఎస్(స్కాలర్ షిప్) పరీక్షా ఫలితాల్లో జెడ్ పి ఎస్ ఎస్ కిష్టాపూర్ విద్యార్థులు క్రమం తప్పకుండా గత ఎనిమిది సంవత్సరాల నుండి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచి పాఠశాల కీర్తిని పతాకల స్థాయిలో నిలుపుతున్నట్లు ప్రధానోపాధ్యాయులు జాడి మురళి తెలిపారు. శుక్రవారం వెలువడిన ఎన్ఎమ్ఎమ్ఎస్ ఫలితాల షార్ట్ లిస్ట్‌లో పాఠశాల నుండి 15 మంది విద్యార్థులు ఎంపిక అయి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచినట్టు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయుల సమిష్టి కృషి, పై విజయాలకు కారణమని, ప్రతి ఉపాధ్యయుని సహకారం మరువలేనిదని అన్నారు. ఇప్పటి వరకు ఒకే పాఠశాల నుండి 231 స్కాలర్‌షిప్‌లు పొందిన ఏకైక పాఠశాల, రాష్ట్రంలో జెడ్‌పిఎస్ఎస్ కిష్టాపూర్ నిలువడం గర్వంగా ఉందని ఈ సందర్భంగా జాడి మురళి అన్నారు. ఇందుకు కృషి చేసిన ఎన్ఎమ్ఎమ్ఎస్ ఇంచారన్జ ఏదులాపురం గోవర్ధనాచారి, కొట్టే రాజన్న, ఆత్రం అరుణ, కె. అశోక్ కుమార్, ఓ.రాజమౌళిలను విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారి శ్రీవెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి విజయ్‌కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి మురళి, ఎస్ఎమ్‌సి చైర్మన్ గాజుల మల్లేశం, సర్పంచ్ కోలా తార-పద్మారావు, ఎంపిటిసి మచ్చ పోశవ్వ-శంకరయ్య అభినందించారు.

## ఆయుష్మాన్ భారత్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి : మనోహర్‌రెడ్డి



**చౌటుప్పల్, మార్చి 12 (ప్రభాతవార్త)**

పేద ప్రజల సంక్షేమానికి ఆయుష్మాన్ భారత్ ఎంతగానో దోహదపడుతుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి అనా న్నరు. మున్సిపాలిటీలోని లింగోజిగూడెంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్ ఆధ్వర్యంలో ఆయుస్మాన్ భారత్ పథకం కింద గ్రామంలోని ప్రతి అర్హుడికి నమోదుకు అయ్యే ఖర్చును సొంతగా శంకర్ ఏర్పాటు చేసిన నమోదును శిబిరాన్ని ఆదివారం మనోహర్‌రెడి ్డ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కౌన్సిలర్‌గా పోటీ చేసి ఓటమి చెందినా ప్రజా సేవలో గమగ్నమైన శంకర్‌ను అభినందించారు. రేషన్ కార్డు కలిగి యున్న ప్రతి ఒక్కరు ఈ పథకంకు అర్హులని, ప్రతి ఒక్కరు నమోదు చేయించుకోవాలన్నారు. పేద కుటుంబం నుంచి వచ్చిన మోడీ నేడు ప్రధానిగా ఉండటంతో ఆ వర్గాలకు చెందిన ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాడన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన నాటి నుంచి ఒక్క కొత్త రేషన్ కార్డు జారీ కాలేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయాలన్నారు. ఆయుస్మాన్ భారత్ పథకం లక్ష్యం, ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో దూడల భిక్షం, ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఊడుగు వెంకటేశం, బాతరాజు సత్యం, బోడ పద్మ, పిల్ల బుచ్చయ్య, బడుగు మాణిక్యం, నల్ల అంజయ్య, బూత్ అధ్యక్షులు కడారి అయిలయ్య, ఊదరి రంగయ్య, ఎర్రగోని లింగస్వామి, పర్నె అచ్చిరెడ్డి, గ్రామ ప్రజలు

## నిబంధనలు పాటించని వాహనాలపై చర్యలు తప్పవు : డిసిపి రాజేష్ చంద్ర

**బీబీనగర్, మార్చి 12 (ప్రభాతవార్త)**



వాహణదారులు నియమ నిబంధనలు పాటించాలని, లేని పక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని డిసిపి రాజేష్ చంద్ర అన్నారు. మండలంలోని గూడూరు టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన వాహనాల తనిఖీ ప్రదేశాన్ని ఆదివారం సిఐ వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సదరం ్భంగా నంబర్ ప్లేట్లు లేని, నెంబర్ ప్లేట్లు సరిగ్గా లేని వాహణదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు ఉండేలా చూసుకోవాలన్నారు. నెంబర్ ప్లేట్లు లేని, నెంబర్ ప్లేట్లు సక్రమంగా లేని 10 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిని స్వాదీనం చేసుకున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

# రెండవ రోజు కొనసాగిన కార్యశాల

**నల్లగొండ టౌన్, మార్చి 12 (ప్రభాతవార్త)**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నల్లగొండ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్, ఐసిఎస్ఎస్ఆర్, దక్షిణ ప్రాంతీయ కేంద్రం ఎస్ఆర్సి సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక శాస్త్రాల పరిశోధకులు, యువ అధ్యాపకులకు పరిశోధన పద్ధతులపై నిర్వహిస్తున్న మూడు రోజుల వర్క్‌షాప్ ఆదివారం రెండవ రోజు కొనసాగింది. డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి వివిధ అంశాలపై చర్చించారు. ఆచార్య కె. స్టీవెన్‌సన్ పరిశోధన పత్రాల రచన, ముద్రణ అంశాలపై చర్చించి తగు మెళకువలను పంచుకున్నారు. పరిశోధన ఫలాలు ప్రపంచానికి తెలియాలంటే ప్రామాణిక ప్రచురణ సంస్థల ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. అకాడమిక్ రంగంలో నిలబడాలనుకునే వారు తప్పనిసరిగా పరిశోధనలు, ప్రచురణలపై దృష్టిసారించాలన్నారు. ఆచార్య ఏ ప్యాట్రిక్ పరిశోధనలో గణాంకాల ద్వారా విశ్లేషణలను వివరించారు. ఎంచుకున్న సమస్య, ఉద్దేశాలు, దత్తాంశాల ప్రాతిపదికన వినియోగించుకోవాల్సిన గణాంక పద్దతులను సవివరంగా



వివరించారు. వెంకటరమణారెడ్డి శాంపిలింగ్ పద్దతులను సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆకుల రవి, డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బూర్ల నాగేశ్వరరావుకు బాల సాహిత్య పురస్కార అవార్డు ప్రధానం

**కోదాడ రూరల్, మార్చి 12 (ప్రభాతవార్త)**



చందమామలో 50కు పైగా కథలు రాసిన రచయిత, కోదాడ ప్రాంతీయ వాసి బూర్ల నాగేశ్వరరావుకు బాల సాహిత్య పురస్కారం అవార్డుతో ఘనంగా సనా ్మనించారు. హైదరాబాద్‌లోని బొగ్గులకుంటలో తెలంగాణ సారస్వత పరిషత్ ప్రాచ్య కళాశాల హాల్ నందు డాక్టర్ మాడభూషి రంగాచార్య స్మారక సంఘం వారు పురస్కారాన్ని అందజేసి సత్కరించారు. తెలంగాణ సారస్వత పరిషత్ కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం చందమామ పుస్తకంలో అనేక చిన్నపిల్లల కథలు రాసిన నాగేశ్వరరావును సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. పత్రిపాక మోహన్ మాట్లాడుతూ బూర్ల నాగేశ్వరరావుతో కలిసి ఈ వేదికపై కూరో ్చవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కార్యకర్త గరిపల్లి అశోక్, డాక్టర్ అమరవాది నీరజ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ పుఃన నిర్మాణానికి విరాళము

**బీబీనగర్, మార్చి 12 (ప్రభాతవార్త)**



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి దేవాలయానికి వెంకిర్యాల గ్రామానికి చెందిన స్వర్గీయ శంకరయ్య కుమారుడు గోడల మహేష్ -పల్లవి కుటుంబ సభ్యులు శ్రేయష్ అనుశ్రీత, మారగోని నాగరాజు-స్వప్నరాణి, ప్రణతి, నందిత కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని రాజగోపురం, విమాన గోపురం పున నిర్మాణం కోసం సమకూర్చిన రూ.1.166 లక్షలను ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బచ్చు అశోక్‌కుమార్‌గుప్తా, కొసిరెడ్డి వెంకటరెడ్డి, సోము రమేష్, డబ్బీకార్ రాజేశ్వర్, యాకరి యాదగిరి, మెరుగు శివకుమార్, మాజీ ధర్మకర్త కొసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు మడుపు రాకేష్, గోడల బలరాం, దేవులపల్లి హనుమాన్, సిసి బ్యాంకు మాజీ డైరెక్టర్ చెరుకు కుమార్, మంద లక్ష్మీనారాయణ, పొట్టిపగారి శివ, నకిర్త అశోక్, మెరుగు లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

## వెల్డ్ ఫ్యూజ్ కార్మిక సంఘం అధ్యక్షునిగా అశోక్

**బీబీనగర్, మార్చి 12 (ప్రభాతవార్త)**

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని వెల్డ్ ఫ్యూజ్ కంపెనీ కార్మిక సంఘం నూతన అధ్యక్షునిగా చిన్నగల్ల అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన కార్మిక సంఘం సమావేశంలో కమిటీ ఎన్నికలను నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా మంద నరేష్, కోశాధికారిగా దండెం జహంగీర్, సహాయ కార్యదర్శులుగా బూడిద యాదగిరి, గాంధ్ల రమేష్, వర్క్ ఇంచార్జీలుగా వెంగల సంజీవరెడి ్డ, గోపి మహేష్, పచ్చి జనార్దన్, ముఖ్య సలహాదారులుగా భువనగిరి రమేష్, జవాజి నగేష్, పచ్చిమట్ల కృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన



అధ్యక్షునిగా ఎన్నికైన అశోక్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వెల్డ్ ఫ్యూజ్ కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు బాషబోయిన శ్రీనివాస్, కొలచెలిమ కృష్ణ, చిన్నగల్ల గణేష్, దడెం జహంగీర్, వగల్దాస్ శ్రీనివాస్, మంద ఉప్పలయ్య తదితరులున్నారు.

## నేడు బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాలు



**అనంతగిరి, మార్చి 12 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని కొత్త గోల్‌తండా గ్రామంలో నేడు బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని గ్రామస్తులు తెలిపారు. ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా ఆదివారం గ్రామంలో ప్రత్యేక పూజలు, మహిళలతో బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు బోనాలతో ప్రదర్శనగా ఆలయానికి చేరుకుని బొడ్రాయి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేలమర్రిలో పేదలకు దుస్తుల పంపిణీ

**మునగాల, మార్చి 12 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో బచ్చలకూరి సాయిలు, కనకమ్మల జ్ఞాపకార్థం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు బచ్చలకూర సుందర్‌రావు స్వరూపారాణి 20 మంది పేదలకు ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బచ్చలకూర సుందర్‌రావు స్వరూపరాణి మాట్లాడుతూ పుట్టిన ఊరు, జన్మస్థలమైన సొంత గ్రామం నేలమర్రిలో తన చిన్ననాటి మిత్రులను కలుసుకుని జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నేను చదువుకునే రోజులలో ఎంతో మంది పెద్దలు నాకు సలహాలు సూచనలు చేశారు. మా అమ్మ నాన్నల జ్ఞాపకార్థం 20 మంది పేదలకు బట్ట లు పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూర అరుణశ్రీ, బచ్చలకూర ముత ్తమ్మ, రాంపంగు మంగమ్మ, వెంకటయమ్మ, కొలకపంగు రాములు, బచ్చలకూర చిన్న వెంకయ్య, బచ్చలకూర ప్రసాద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## పేద కుటుంబానికి రూ. 50వేలు ఆర్థిక సహాయం అందజేసిన ఎంపి కోమటిరెడ్డి

తిప్పర్తి, మార్చి12, (ప్రభాతవార్త):



తిప్పర్తి మండలం రాయినిగూడెం గ్రామానికి చెందిన విశ్వనాథుల నాగాచారి దినసరి కూలీగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు కూలి పనుల నిమిత్తం చెట్లు తొలగించే పనికి వెళ్ళగా ప్రమాదవశాత్తు చెట్టు మీద పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వారిది రెక్కాడితే డొక్కాడని పేద కుటుంబం నాగాచారి మృతితో అతని భార్య, ఇద్దరు పిల్లలు దిక్కులేని వారయ్యారు. ఈ విషయాన్ని స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు ద్వారా తెలుసుకున్న భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనివార్య కారణాల వలన తాను రాలేకపోయినప్పటికి వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా రూ. 50వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు మండల నాయకులు మృతుని కుటుంబానికి అందజేశారు. మృతుని ఇద్దరు పిల్లల చదువుల విషయంలో కూడా సహకరిస్తానని, బాధిత కుటుంబానికి ఏ ఆపద వచ్చినా తనను సంప్రదించాలని , వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భరోసా ఇచ్చి ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బద్దం సుధీర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జూకూరి రమేష్, ఎంపిటిసి పల్లె యల్లయ్య, మాజీ సర్పంచ్ వనపర్తి అంజయ్య, ఖమ్మంపాటి కృష్ణ, బొంత నాగయ్య, వలిశెట్టి నాగరాజు, ఖమ్మంపాటి అంజిబాబు, బొంత మహేష్, వలిశెట్టి సురేష్, బొంత రమేష్, ముత్తినేని పెద్దులు, బొంత రమేష్, జూకూరి జానయ్య, మేడిశెట్టి చిన్న నాగయ్య, ముత్తినేని నాగయ్య, బొంత వెంకటయ్య, బొంత వెంకన్న, బొంత శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు రూ. 40వేలు ఆర్థిక సహాయం

### బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు

నకిరేకల్, మార్చి12, (ప్రభాతవార్త):



నకిరేకల్ మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు. కందికంటి రామచంద్రయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ. 10వేలు, అబ్బగోని సైదులు గౌడ్ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా రావుల సైదమ్మ, పిల్లల లలిత అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య ఖర్చులకు ఒక్కొక్కరికి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం గ్రామానికి చెందిన పేద వృద్ధులు అయిన సిద్దోజు సోమమ్మ, పైళ్ల పార్వతమ్మ, షేక్‌బేగం, వట్టే లచ్చమ్మ, సిద్దోజు వెంకటరమణలకు మందుల ఖర్చులక రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం తన స్నేహితుని తండ్రి అయిటిపాముల వెంకటక్రిష్ణం ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ గొడ్డేటి సైదులు, ఎస్‌సి సెల్ మండల నాయకులు బొల్లేద్దు లక్ష్మయ్య, యంఈఎఫ్ రాష్ట్ర నాయకులు కందికంటి అంజయ్య, పెద్దమేతర్ వెంకన్న, తుమ్మల నగేష్, కందికంటి పిచ్చయ్య, కందికంటి మల్లయ్య, చిలుముల శ్రీను, షేక్ మున్సీర్, బిజిఆర్ సైన్యం యువత పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసు అధికారులు

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో డిసిపి రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ కార్య క్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్లు లేని, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను తనిఖీ చేసి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కోట్ల నర్సింహారెడ్డి, ఎస్ఐ రాఘవేందర్ గౌడ్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బిజెపి మహిళా నాయకులకు క్షమాపణ చెప్పాలి

నకిరేకల్, మార్చి12, (ప్రభాతవార్త):





భారతీయ జనతా పార్టీ ఇంచార్జి ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు నకిరేకల్ పట్టణ అధ్యక్షులు పల్ల శ్రీనుగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన చిరుమర్తి లింగయ్య దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడో జరిగిన సంఘటను బండి సంజయ్ అన్న వాఖ్యాలను వక్రీకరించి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అహంపూరితంగా బిజెపి నాయకుల కార్యకర్తల భార్యలను ముద్దులు పెడతాం అని వాఖ్యాలు చేయడం ఇదంతా తన టికెట్ కాపాడుకోవడం కోసం ఐ కమాండ్ మెప్పు పొందడం కోసం బిజెపి నాయకులు కార్యకర్తల మరియు మహిళా నాయకులు పై బిఆర్ఎస్ నాయకులు ముద్దులు పెడుతారు అని అనడం తన సంస్కారహీనుడై. కేసిఆర్ దగ్గర మెప్పు పొందడం కోసం మాట్లాడిన మాటలు తెలంగాణ మహిళ లోకానికి సిగ్గుచేటు అని ఈరోజు చూసుకున్నట్లుయితే బిజెపి పార్టీ భారత దేశ ప్రథమ పౌరురాలు ఒక మహిళను రాష్ట్రపతిగా చేసిన ఘనత భారతీయ జనతా పార్టీకి చెందుతుంది. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరికి తెలిసిన విషయమే కావున మీ యొక్క అహంకారపు మాటలు తగ్గించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులకు క్షమాపణ చెప్పాలని లేని యెడల నకిరేకల్ నియోజకవర్గంలో మీరు ఎక్కడికి వెళ్లిన మీకు భారతీయ జనతా పార్టీ నాయకుల కార్యకర్తల నుండి నిరసనలు దాడులు ఎదురవుతున్నాయి. ఖచ్చితంగా మీకు రాబోయే ఎలక్షన్‌లో తగిన బుద్ధి చెప్తామని భారతీయ జనతాపార్టీని నకిరేకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గెలిపించుకుంటామని సవాలన చేస్తున్నాము. తస్మాజాగ్రత్త. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మైల నర్సింహ్మా, యాదాద్రి భువనగిరిజిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, బిజెపి రాష్ట్ర నాయకులు చేపూరి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు ఐతగోని అనిత, పట్టణ ఇంచార్జి గుడికుంట్ల సాయన్న, నల్లగొండ జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షులు గోలి ప్రభాకర్ మరియు మండల పట్టణ అధ్యక్షులు పొట్టపల్లి నర్సింహ్మ, తాటిపాల శివకృష్ణ, కోరెళ్ళ శ్రీను, రాచకొండ గోపి,పట్టణ ప్రధాన కార్యదర్శి మైల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాసం శ్రీను, మహిళా నాయకులు, యువ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గృహలక్ష్మిపేరిట మరో మోసపూరిత పథకానికి శ్రీకారం చుట్టిన బిఆర్ఎస్ సర్కార్

### : దైద రవీందర్

నకిరేకల్, మార్చి12, (ప్రభాతవార్త):




నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దైద రవీందర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు టైం దగ్గర పడటంతో గృహలక్ష్మి అని మరో మోసపూరి పథకాన్ని ప్రకటించిన బిఆర్ఎస్. ముఖ్యంగా డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ళపై చాలా మంది పేదలు బోలేదు ఆశలు పెట్టుకున్నప్పటికి ఈస్కీంపై సర్కారు చేతులు ఎత్తేసింది. గత 9సంవత్స రాల నుండి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణాల విషయంలో ప్రభుత్వ అంచనాలు తప్పి ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని ఈ క్రమంలో సొంత జాగ ఉన్న వారికి ఆర్థిక సహాయం చేస్తామని కంటి తుడుపు ప్రకటన మాత్రమే చేసింది. జాగా ఉన్నవారికి రూ.3లక్షల మూడు విడతల్లో ఇస్తామని ఉంటున్నారు. ఈ పెరిగిన ధరలతో ఈ డబ్బుతో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కట్టుకోవడం సాధ్యమా? జాగ లేని వారికి పరిస్థితి ఏంటి? వారికి ఎప్పుడు ఇల్లు కట్టిస్తారు. రాష్ట్రంలో అక్కడక్కడా పూర్తయిన ఇళ్ళు లబ్దిదారులకు ఎందుకు అప్పగిస్తలేరు. ఇందిరమ్మ ఇళ్ళ పాత బకాయిలు మాఫీచేస్తున్నట్లు ప్రకటన మోసమా కదా? 70 నుంచి 80 శాతం బకాయిలు లబ్దిదారులకు కట్టిన తర్వాత మాఫీ అంటున్నారు. మరి కట్టినవారికి తిరిగి ఇస్తారా? ధనిక రాష్ట్రం అని చెప్పుకునే మీరు గ్యాస్ ధరలు పెరిగినప్పుడు ఆ భారం పేదవాడి మీద పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వంలా మీరు సబ్సిడీ ఎందుకు ఇవ్వరు?. మీ మోసపూరిత హామీలను నమ్మే పరిస్థితి ప్రజల్లో లేదని మీకు ఇల్లు లేని పేదలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రైవేట్‌భూములను కొని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రభుత్వమే కట్టి ఇల్లు లేని వారికి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, యండి. యూసుఫ్, అబ్దుల్ మజీద్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్‌గౌడ్, వంటెపాక సతీష్, వెంకటేశ్, నల్లగొండ సాయి, నల్లగొండ మహేష్, దైద సురేష్, నవీన్, మాచర్ల నరేష్, పందిరి సతీష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గౌతమ్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల 7వ వార్షికోత్సవ వేడుకలు

నల్లగొండ అర్బన్, మార్చి12, (ప్రభాతవార్త):



గౌతమ్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల 7వ వార్షికోత్సవ వేడుకలను నల్లగొండలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎంతో అవ సరమని, ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి ప్రదర్శనలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు జాన్ శాస్త్రి, నల్లగొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అభ్యర్థి చీర పంకజ్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ జెరిపోతుల అశ్విని భాస్కర్, గౌతమ్ స్కూల్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ రమేష్ రెడ్డి, కరస్పాండెంట్ శిరీష, ఉపాధ్యాయులు ఫిరోజు, అమరావతి, వీరయ్య, శోభన్, ధన, లక్ష్మి, శ్రీలత, కౌసర్, రాధా, హాజీబాబా తోపాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిజెపి బండి సంజయ్‌లు మహిళలను విచక్షణ లేకుండా మాట్లాడడం అత్యంత హేయమైనది

నకిరేకల్, మార్చి12, (ప్రభాతవార్త):

తాము ప్రజాప్రతినిధులము, ఎమ్మెల్యే, ఎంపిలము అనే కనీస విచక్షణ గాని, జ్ఞానం గాని లేకుండా చిరుమర్తి లింగయ్య బిజెపి మహిళల గురించి, బండి సంజయ్ కల్వకుంట్ల కవిత గురించి అశ్లీల పదజాలాన్ని ఉపయోగించడం సంస్కారహీనము. అత్యంత హేయమైనది. సామాన్యులు కూడా ఇటువంటి పరుశపదజాలాన్ని ఉపయోగించరు. వీరి భాషా ప్రయోగాన్ని చూస్తుంటే వారి పార్టీలు కూడా వారికి అంగీకరించే స్థితిలో లేవు. వీరు రాజకీయ వ్యవస్థనే భ్రష్టుపట్టిస్తున్నారని, నీతి నియమాలున్న తెలంగాణ సమాజం ఇటువంటి భాషను అంగీకరించదని ప్రజాపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకట్‌స్వామి అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కొండగూడూరు సత్యనారాయణచారి, ఈదిగాని కుమార్ యాదవ్, దుర్గం జలంధర్, కొండ నాగరాజుగౌడ్, రేకల సైదులు, గోలి భాస్కర్, మక్కా చంద్రశేఖర్, కప్పల రాకేష్‌గౌడ్, బెల్లం అశోక్, నకిరేకంటి సతీష్, దొంతం అంజయ్య పాల్గొన్నారు.



# కన్నులపండువగా కల్యాణ వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మేళ్ళచెరువు మార్చి 12 (ప్రభాతవార్త)
స్థానిక మైహోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం 25వ కళ్యాణ మహోత్సవ బ్రహ్మోత్సవ కార్యక్రమాలు కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. విశ్వక్సే నారాధన, నవకలశ స్థపనాలు, పుణ్యాహవచనం, రక్షాబంధం, మృత్యంగ్రహణం, పంచామృతాభిషేకములు, అంకురారోపణము, ధ్వజాదివాసం, భజనలు, గుడిసేవలు, హారతులు, విశేష అర్చన లు, స్వామివారికి, అమ్మవార్లకు బ్రహ్మోత్స వముల పసుపు, కుంకుమల సమర్పణ కార్యక్రమాలు అ త్యంత వైభవ ంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో రామనుజదాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి, మునగాల రాజరుణ, నందనమూడి శ్రీనివాసరావు అనూరాధ, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు, ముడుంబై నరి ్సంహారంగాచార్యులు, శ్రీమన్నారాయణచార్యులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.



# పట్టణ టిడిపి అధ్యక్షునిగా జంగారావు

నేరేడుచర్లటౌన్ మార్చి 12 (ప్రభాతవార్త)
నేరేడుచర్ల పట్టణ టిడిపి అధ ్యక్షునిగా పొనుగోటి జంగారావు నియమితులయ్యారు. జంగారావు గతంలో తెలుగుదే శం పార్టీ టిఎన్‌టియుసి పార్లమెంటరీ కార్యదర్శిగా, సూర్యపేట జిల్లా టిఎన్‌టియుసి కార ్యదర్శిగా పని చేశారు.ఆ యన పనితనాన్ని గుర్తించి రా ష్ట్ర పార్టీ పట్టణ టిడిపి అధ ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా జంగారావుమాట్లాడుతూ ప్రభుత్వ వైఫలా ్యలను ప్రజల్లోకి తీసుకెళుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు, రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, పార్లమెంటరీ అధ్యక్షుడు నెల్లూరు దుర్గాప్రసాద్, స్థానిక నాయకులు ఇంజమూరి వెంకటయ్య, పాల్వాయి రమేష్, గుమ్మడపు నాగేశ్వరరావు తదితరులకు కృతజ ్ఞతలు తెలిపారు.



# నూతన రామాలయ నిర్మాణానికి సన్నాహక సమావేశం

నేరేడుచర్లటౌన్ మార్చి 12 (ప్రభాతవార్త)
నేరేడుచర్ల మున్సిపాలి ్టపరిధిలో తహసిల్దార్ కార్యాలయం సమీపంలో నూతన రామాలయం నిర్మాణానికి ఆదివారం సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం హుజూర్‌నగర్ రోడ్డులో ఉన్న అయోధ్య రామాలయం జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా కొంతభాగం పోవడంతో ఇరుకుగా ఉండటంతో స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త దివంగత రాచకొండ సీతారామనర ్సయ్య కుమారులు రాచకొండ రామచంద్రయ్య, రాచకొండ నాగేశ్వరరావు, దివంగత రాచకొండ రామారావు కుమారులు రాచకొండ మధు, రాచకొండ నాగమాధవ్‌లు 18 గుంటల స్థలాన్ని రామాలయ నిర్మాణానికి ఇవ్వడంతో నేడు నిర్మాణం గురించి అవగాహన సమావేశం నిర్వహించారు. గుడి నిర్మాణ స్థలంలోనే ఈనెల 30న శ్రీరామనవమి సందర్భంగా ఘనంగా సీతారాముల కళ్యాణంను నిర్వహించాలని, కళ్యాణ మహోత్సవం సందర్భంగా మహాఅన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ జయబాబుతో పాటు స్థలదాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి



చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ సర ్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాచకొండ రామ్మోహన్‌రావు, ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్,వల్లంశెట్ల రమేష్‌బాబు, కుంకు శ్రీను, రణపంగ నాగయ్య, వేమూరి నారాయణ, కె.నగేష్, ఆకారపు వెంకటేశ్వర్లు, జట్టి వెంకన్న, శ్రీను, రాజిరెడ్డి గోపాల్‌రెడ్డి, సుందరయ్య, గజ్జ ల కోటేశ్వరరావు, సైదిరెడ్డి, ఊట్కూరి నటరాజ్, కొణతం నారాయ ణరెడ్డి, కొణతం సీతారాంరెడ్డి, వినాయకరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలిమేర ముత్యాలమ్మ తల్లి జాతర

దామరచర్ల మార్చి 12 (ప్రభాతవార్త)
దామరచర్ల, తాళ్లవీరప్పగూడెం శివార్లలో వెలసియున్న పోలిమేర ముత్యాలమ్మ తల్లి జాతరను ఆదివారం ఘనంగానిర్వహించారు. ప్రతి ఏటా ఆనవాయితీ జరిగే ఈ జాతర మహోత్సవాన్ని నాలుగు గ్రామాల ప్రజలు వేలాదిగా తరలి వచ్చి అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. మొక్కులు ఉన్నవారు బలులు సమర్పించిబోనాలు వండి నైవేద్యం సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతోపాటు పానకాన్ని, మజ్జిగను అందజేశారు. భక్తులను అలరించేందుకు కోలాటాలు, ఎడ్లు పందేల వంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ జాతరకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రత్యేకంగా తరలివచ్చి పూజలు నిర్వహించారు. అధికారపార్టీనుండి స్థాని క ఎమ్మెల్యే తనయుడు సిద్ధార్థ, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, డి.వెంకటేశ ్వర్లు, కోఆప్షన్ సభ్యులు నాగుల్‌మీరా, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.శంకర్‌నాయక్, మండలపార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, బత్తుల లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు బంటు కిరణ్, చల్లా అంజిరెడ్డి, గాలం వెంకన్న, సైదారావు తదితరులు





# బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

చండూరు,మార్చి 12,(ప్రభాతవార్త):
బండి సంజయ్ ఎమ్మెల్సీ కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ తెలంగాణ భారత రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బూతరాజు దశరథ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకన్న,పట్టణ మహిళావిభాగం అధ్యక్షురాలు సంగెపు సువర్ణ , సర్పంచులు ఎర్రయ్య, టిఆర్ఎస్ నాయకులు నాగిళ్ల శంకర్, మొగుదాల వెంకన్న, జూలూరి శ్రీనివాస్, మామిడి రాజు, దోటి చంద్రశేఖర్, సంగెపు శ్రీను, ఇరిగి రామకృష్ణ,గండూర్ నగేష్, పున్న సైదులు, పాశం వెంకట్‌రెడ్డి, మహేందర్, మహబూబ్, సంగెపు సతీష్ పాల్గొన్నారు.



# సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

గరిడేపల్లి మార్చి 12 (ప్రభాతవార్త)



గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో అనారోగ్యంపాలై చికిత్స పొందిన దొంతగాని గురవయ ్యకు హుజూర్‌నగర్‌శాసనసభ ్యలు శానంపూడి సైదిరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.34 వేలనుచెక్కును మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుగులోతు శ్రీష్ణానాయక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్వారం సింగిల్ విండో వైస్ చైర్‌పర్సన్ కృష్ణకుమారి, బిఆర్ఎస్ నాయకులు రామయ్య, అంజయ్య, వెంకటేశ్వర్లు, నర్సయ ్య, కృష్ణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

నేరేడుచర్లరూరల్ మార్చి 12 (ప్రభాతవార్త)
నేరేడుచర్ల మున్సిపాల్టీలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని డయాలసిస్ పేషెంట్లు వైద్యా ధికారులను ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత ్వం కొత్తగా ఏర్పాటు చేయనున్న డయాలసిస్ సెంటర్లలో ఒకదానిని నేరేడుచర్ల మున్సిపాల్టీలో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. మిర్యాలగూడలోని డయాలసిస్ సెంటర్లో రాత్రి మొత్తం డయాలసిస్ నడవడంవలన పేషెంట్లు ఇబ ్బందులకు గురవుతున్నారు. నేరేడుచర్లలోడయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం వలన మిర్యాలగూడ, హుజూర్‌నగర్ డయాలసిస్ సెంటర్లలో ఒత్తిడి తగ్గిపేషెంట్లకు సౌకర్యంగా ఉంటుంది. నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డయాలసిస్ సెంటర్ ఏర్పాటుపై దృష్టి సారించాలని పేషెంట్లు కోరుతున్నారు.

# జనసేన ఆవిర్భావ సభకు తరలి రండి

అడవిదేవులపల్లి మార్చి 12 (ప్రభాతవార్త)
మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు, మహిళలు, కార్యకర్తలందరు మార్చి 14న మచిలీపట్నంలో జరగనున్న జనసే న పార్టీ 10వ ఆవిర్భావ సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర పర్యవేక్షణ కమిటి సభ్యులు, ఉమ్మడి నల్లగొ ండ జిల్లా ముఖ్య నాయకులు మేకల సతీష్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొట్ర గో వర్ధన్ పిలు పునిచా ్చరు. ఈ సందర ్భంగా



ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కి పాటుపడి యువతను రా జకీయాలలో ప్రోత్స హించే పార్టీ ఏదైనా ఉందంటే జనసేన పార్టీయే అన్నారు. నియోజకవర్గంలోని ప్రజల సమ స్యలపై నిరంతరం జనసేన పార్టీ పోరాడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలోపార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

చండూరు,మార్చి 12,(ప్రభాతవార్త):
మున్సిపాలిటీలలో రూ.282కోట్లతో మోడ్రన్ దోభీఘాట్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి కెసిఆర్ జీవో ఉత్తర్వులు జారీ చేశారని, అందుకు సంతోషం వ్యక్తం చేస్తూ చాకలి ఐలమ్మ సంఘం నాయకులు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సంఘం నాయకులు బూతరాజు వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సంఘం ఫౌండర్ చైర్మన్,రచయిత నాగిళ్ల శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపజేయడం సంతోషకరమన్నారు. మునుగోడు ఎన్నికల్లో రజకులు బిఆర్ఎస్‌కు అండగా నిలిచారని , ముందుముందు జరగబోయే ఎన్నికల్లో తమ మద్దతు తెలుపుతామన్నారు. రాష్ట్రంలోని రజకులకు డబుల్ బెడ్రూంలు, రాజకీయాల్లో గ్రామ పంచాయితీనుండి అసెంబ్లీవరకు సీట్లు కేటాయించాలని, వివిధ నామినేటెడ్ పోస్టుల్లో స్థానం కల్పించాలని,ప్రభుత్వ రంగ సంస్థల్లో అవకాశాలు, ప్రత్యేక చట్టాలు తదితర సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బూతరాజు రమేష్, జాగృతి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు లతీఫ్, పాషా, మామిడి రాజు, ఇరిగి రామకృష్ణ,చోపరి వెంకన్న, అబ్దుల్, బూతరాజు వెంకన్న, భిక్షం, శ్రీను, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎప్రిల్ 5న చలో ఢిల్లీని జయప్రదం చేయండి

చండూరు,మార్చి 12,(ప్రభాతవార్త):

దేశంలో బిజెపి నాయకత్వంలోని మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధాలను ప్రతిఘటిస్తూ ఎప్రిల్ 5న చలో ఢిల్లీని కార్యక్రమం నిర్వహిస్తున్నామని , కార్యక్రమానికి కార్మికులు, రైతాంగం , ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ,రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండల శ్రీశైలంలు పిలుపునిచ్చారు.ఆదివారం సిఐటియు,వ్యవసాయ, రైతుసంఘాల చండూరు మండల కమిటీల ఆధ్వర్యంలో ఐక్యమండల సదస్సుస్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించారు. ఈ సదస్సుకు వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రెండవసారి అధికారంలోకి వచ్చిన మోడి ప్రభుత్వం కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధాలను వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు విస్మరించారని, కార్పోరేట్‌కు అనుకూల విధానాలు అమలు చేస్తున్నారని అన్నారు. కార్మికులు పోరాడి తెచ్చుకున్న 44 కార్మిక చట్టాలను 4లేబర్‌కోడ్‌లుగా మార్చారని,వారి హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను కార్పోరేట్‌లకు దోచిపెట్టే విధానాలపై, మతోన్మాద రాజకీయాలపై ప్రజలు శంఖం



పూరించాలని పిలుపునిచ్చారు. చలోఢిల్లీ ప్రచార క్యాంపెయిన్‌ను గ్రామ స్థాయివరకు తీసుకుపోవాలని,అందుకు జనరల్‌బాడీ సమావేశాలు, జీపుజాతాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ సదస్సులో సిఐటియు మండల కన్వీనర్ మొగుదాల వెంకటేశం, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, రైతుసంఘం,సిఐటియు నాయకులు నరసింహ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

మిర్యాలగూడ రూరల్, మార్చి 12 ప్రభాతవార్త



బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోకుంటే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని భారత జాగృతి నల్లగొండ మహిళా కన్వీనర్ పల్లూరి రజిని అన్నారు. ఆదివారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితకు, తెలంగాణ మహిళా సమాజానికి బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జాగృతి పట్టణ అధ్యక్షురాలు పెండ్యాల పద్మావతి, శశికళ, జానకమ్మ, నాగశ్రీ, సత్యావతి, వసంత, అలివేలు, పుష్పమ్మ, వెంకట్రావమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలి

## - శాసన మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి

మిర్యాలగూడ క్రైం, మార్చి 12 ప్రభాతవార్త

పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక పట్టణంలోని చర్చిరోడ్డు ఇస్లాంపురం వద్ద అత్యాధునిక సౌకర్యాలతో 24గంటల వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేసిన రివర్ హాస్పిటల్‌ను మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఆగ్రోస్ రాష్ట్ర చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ట్రైకార్ చైర్మన్ రామచందర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రివర్ హాస్పిటల్స్ ఎండి నూకల రవీందర్‌రెడ్డితో కలిసి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి హాస్పిటల్‌నంతరం జ్యోతి ప్రజ్వలన చేసిన వివిధ విభాగాలకు చెందిన ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించారు.

ఈ సందర్భంగా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతానికి చెందిన వైద్యులు నైపుణ్యంతో రివర్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రైవేట్ వైద్య రంగంలో విపరీతమైన పోటీ ఉందని, సేవలు మెరుగ్గా అందించాలన్నారు. ప్రతి పేదవాడికి వైద్య సేవలు



అందించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ మన ప్రాంతానికి చెందిన 30మంది స్పెషలిస్ట్ వైద్యులు హైద్రాబాద్ తదితర ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్నారని వారందరూ తమ ప్రాంత వాసులకు మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అప్కాబ్ రాష్ట్ర మాజీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి, హాస్పిటల్స్ నిర్వాహకులు చెన్ను వీరారెడ్డి, రాఘవేంద్రరెడ్డి, వెంకట్‌రెడ్డితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), బిఆర్ఎస్ జిల్లా నాయకులు నూకల హన్మంతరెడ్డి , డిసిసిబి మాజీ డైరెక్టర్ సజ్జల రవీందర్‌రెడ్డి, మదన్‌రెడ్డి, ఏడుకొండలు, ఐఎంఏ అధ్యక్షులు, డాక్టర్లు మాదవకుమార్, శేఖర్‌రెడ్డి, పద్మనాభరెడ్డి , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో మిర్యాలగూడ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

వారంతా 36 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్నారు. మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1987-89 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం యాదగిరిగుట్టలో పూర్వ విద్యార్థుల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా3 ఆడి, పాడి ఆనందోత్సవాల మధ్య గడిపారు. విద్యార్థి దశలో జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం చేస్తున్న పనులు, హోదాలో పాటు పరిచయం చేసుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో బూర సైదులు, మెరుగు చంద్రమోహన్, ఆజామ్ ఖాన్, తన్నీరు శ్రీనివాస్, రంగా ప్రసాద్, అరుణ, రేపూరి కొండల్, శ్రీదేవి, రమేష్, వెంకటమ్మ, సోమయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అలయాభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే భగత్

త్రిపురారం, మార్చి 12 ప్రభాతవార్త

మండలంలోని జి.అన్నారం గ్రామంలో కొలువైన శ్రీశ్రీ సీతారామచంద్రస్వామి అలయాభివృద్ధికి కృషి చేస్తానని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. ఆదివారం దేవాలయ 7వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నిడమనూర్ ఎంపిపి చైర్మన్ మర్ల చంద్రారెడి , బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరేందర్, నాయకులు దూళిపాల రామచంద్రయ్య, సర్పంచ్ సుభాస్‌రెడ్డి, మండల మహిళా ఉపాధ్యక్షురాలు జి.వనజ, రమేష్, సత్యయ్య, ప్రదీప్‌రెడ్డి , నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా శ్రీశ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనను అలయ మర్యాదలతో నిర్వాహకులు ఆహ్వానించి సన్మానించారు. ఆయన వెంట సంతోష్‌రెడ్డి, న్నపురెడ్డి, వెంకట్రాములు, సతీష్‌లున్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ: మండలంలోని దుగ్గేపల్లి గ్రామానికి చెందిన కాడబోయిన ఉపేందర్‌ను నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, ఎంపిపి చైర్మన్ మర్ల చంద్రారెడ్డిలతో ఆదివారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన బాధితుని ఆపరేషన్‌కు అవసరమైన ఆర్థిక సహాయాన్ని ఎన్‌టిసి రూపంలో ఇప్పిస్తానని హామీనిచ్చారు. వారి వెంట రామచంద్రయ్యలున్నారు.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న దర్శకుడు గుణశేఖర్

యాదాద్రి ప్రభాతవార్త:

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని సినీ దర్శకుడు గుణశేఖర్ శనివారం సాయంత్రం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శంకుతల సినిమా ఏప్రిల్ 14వ తేదీన విడుదలకు సిద్ధంగా ఉందని, ఈ మేరకు పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నీ దిగ్విజయంగా పూర్తయ్యాయని గుణశేఖర్ తెలిపారు. కలలు సాంప్రదాయాలన్నీ సీఎం కేసీఆర్‌కు ఉన్న అభిమానం అభిరుచి ప్రోత్సాహనికి యాదాద్రి ఆలయం నిదర్శనం అన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సిద్ధార్ధ

మాడ్గులపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:



మండలంలోని పాములపాడు గ్రామానికి చెందిన శేషాగాని పార్వతమ్మ ఇటీవల మృతి చెందడం జరిగింది. మృతురాలి కుటుంబాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే తనయుడు, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్ధ ఆదివారం పరామర్శించారు. మృతురాలి దశదినకర్మల ఖర్చులకు గాను గ్రామపంచాయతీ సర్పంచ్ యాతం లక్ష్మినరేందర్‌రెడ్డి, రూ.5వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు చింతకాయల సైదులుయాదవ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఈదయ్య, సైదులుతో పాటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పూర్తి చేసిన ఎమ్మెల్యే కంచర్లకు కృతజ్ఞతలు

మాడ్గులపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:

మాడ్గులపల్లి మండల కేంద్రంలోని 6వ వార్డులో గత 40 సంవత్సరాలుగా సీసీ రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి జిల్లా ఇన్‌చార్జీ పుల్లెంల సతీష్ సమస్యను నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది. స్పందించిన ఎమ్మెల్యే సీసీ రోడ్లకు అవసరమైన నిధులు కేటాయించి రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. దీంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పుల్లెంల సతీష్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు చెందిన వాడలను గత ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. మా సమస్యను గుర్తించి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు సంపూర్ణ



సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాలనీ వాసులు ఎస్ఎంసి చైర్మన్ దర్శనం ప్రదీప్‌కుమార్, లోడంగి సైదులు, శేఖర్‌రెడ్డి, వెంకటయ్య, రంజిత్, చంటి, కిట్టు, పాషా పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయానికి రూ.1లక్ష విరాళం అందించిన ఎంపీ కోమటిరెడ్డి

మాడ్గులపల్లి, మార్చి 12 (ప్రభాతవార్త): మాడ్గులపల్లి మండలం దాచారం గ్రామంలోని శ్రీ అభయాం జనేయస్వామి దేవాలయానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.1లక్ష విరాళం అందజేశారు. ఇటీవల దేవాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తనవంతుగా దేవాలయానికి విరాళాన్ని అందజేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆదివారం స్థానిక జడ్పీటిసి పుల్లెంల సైదులు, తిప్పర్తి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్ద సుధీర్‌ల ద్వారా దేవాలయ కమిటీ సభ్యులకు రూ.1లక్ష నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు చింతకుంట్ల వెంకట్‌రెడ్డి, జానయ్య, యర్రమాద రవీందర్‌రెడ్డి, యర్రమాదవ అమృతరెడ్డి, యాదవ సంఘం అధ్యక్షుడు వంశీ, మండల పార్టీ



అధ్యక్షుడు జక్కలి సతీష్, యర్రమాద వెంకట్‌రెడ్డి, సత్య భూపాల్‌రెడ్డి, సర్పంచ్ బెల్లి శ్రీను, రమేష్, సైదులు, ఉపసర్పంచ్ జానయ్య, బొల్లంపల్లి సైదులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడి కొండంత, లాభం గోరంత

### రైతు సంఘం జాతీయ నాయకులు జూలకంటి రంగారెడ్డి

హాలియా, (ప్రభాతవార్త), మార్చి 12: అన్నదాత రైతన్నలు నేటి పరిస్థితుల్లో సేద్యానికి కొండంత పెట్టుబడి పెట్టిన గోరంత లాభం కూడా రావట్లేదని తక్షణమే రైతులు సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధర గ్యారంటీ చట్టం చేయాలని రైతు సంఘం జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యేజూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం హాలియాలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ పత్తికి కేవలం 6,600 రూపాయలు మాత్రమే నిర్ణయించిందని అట్టి ధరనుకూడా సీసీఐ అమలు చేయకపోవడంతో దళారీల చేతిలో రైతులు దగాకు గురవుతున్నారన్నారు. ఈఏడాది తెలంగాణలో పత్తి నకిలీ విత్తనాలు అధికంగా విస్తరించాయని తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఉప ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, నియోజకవర్గంలో బత్తాయి సాగు అధికంగా సాగు చేస్తున్నారని పెద్దవూరలో జ్యూస్ ఫ్యాక్టరీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ న తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి రైతులు, వ్యవసాయ కార్మికులు,




కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, కెవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు పొదిల వెంకన్న, కారంపూడి ధణమ్మ, జటావత్ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హాత్ సే జోడో యాత్రను విజయవంతం చేయాలి

తిరుమలగిరి 12 (ప్రభాతవార్త): త్వరలో మండల కేంద్రంలో జరగబోయే హాత్ సే జోడో యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ పిలుపు మేరకు దేశంలో, రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాల తీరును గడగడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రజలకు మేలు చేసిన పథకాల గురించి మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు వివరించి చైతన్యపరచాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు 2లక్షల రుణమాఫీ కేవలం రూ.500కు గ్యాస్ సిలిండర్, ఫీజు రియంబర్స్‌మెంట్, పంటకు గిట్టుబాటు ధర, యువతకు ఉద్యోగ అవకాశాలు, ధరణి పోర్టు రద్దు, రైతులకు కల్లాల వద్దే కాంటాలు, రైతు బంధు, ఒకే ఇంట్లో ఇద్దరికి పింఛన్లు, సబ్సిడీ రుణాలు, ఇండ్ల నిర్మాణానికి 7 లక్షలు, ఉచిత విద్య ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు



చేస్తుందని వీటన్నింటిని ప్రజలకు వివరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు అమరేందర్‌రెడ్డి, గుండెపురి ఎంపిటిసి జమిలాల్, కాంగ్రెస్ నాయకులు రామోజీ, ప్రేమ్‌ప్రసాద్, లాక్య, నర్సయ్య, పులిమామిడి యాదగిరి, పరుశరాములు, రాజు, మల్లయ్య, రాములు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబా 28వ వార్షికోత్సవం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 12 (ప్రభాతవార్త)



పట్టణంలోని షిర్డి సాయిబాబా మందిరంనందు బాబా 28వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు ఉదయం కాకడ హారతి, బాబా రుద్ర నమకచమకములు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అనంతరం అలంకరణ, మంత్రపుష్ప నీరాజనం, గులాబీ, చామంతి పూలతో పుష్పార్చన నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమం దేవాలయ అర్చకులు హనుమకుమార్‌శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. దేవాలయ అధ్యక్షులు త్రిపురమల్ల అంజయ్య, కార్యనిర్వాహణ అధికారి ఒరుగంటి నాగేశ్వరరావు, కోశాధికారి తొడుపునూరు శేఖర్, సహాయ కార్యదర్శి ఆకుల రాము, ఊరె వెంకయ్య, గజ్జి ప్రభాకర్, నోముల సీతారామయ్య, వంకాయల లింగయ్య, కోటా నాగేశ్వరరావు, నాగలక్ష్మి, రాజ్యలక్ష్మి, ఇందిర, కళావతి, కామేశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్‌ను ప్రారంభించిన బీజేపీ నాయకులు



పెన్‌పహాడ్, మార్చి 12, (ప్రభాతవార్త): బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు మండల పరిధిలోని మేఘ్యా తండా గ్రామంలో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ పథకాన్ని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి లకావత్ వీరన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాలోత్ నాగు, శ్రీకాంత్, శంకర్, సురేష్, సోమ్లా పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో వీడ్కోలు సమావేశం

హాలియా, (ప్రభాతవార్త), మార్చి 12:



హాలియా మున్సిపాలిటీలోని కృష్ణవేణి పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా 10వ తరగతి విద్యార్థులు తమ అనుభవాలను, పాఠశాలకు తమకు ఉన్న అనుభవం గురించి తెలియజేశారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులను ఆదుకోవాలి

తిరుమలగిరి 12 (ప్రభాతవార్త): తిరుమలగిరి మున్సిపాలిటీలోని పద్మశాలీ కాలనీలో చేనేత కార్మికుల సమస్యలను అడిగి కార్మికులందరికి ప్రభుత్వం నుంచి రావాల్సిన మెటీరియల్ వాటి వివరాలను మగ్గం నడిపి చీరలు నేయడానికి కావాల్సిన సరుకుల గురించి ఆదివారం నాడు కార్మికుల దగ్గరికి వెళ్లి వారి వివరాలను తెలుసుకోవడం జరిగిందని జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అన్నారు. చేనేత కార్మికులకు దళిత బంధు లాగా కార్మిక బంధు ఇవ్వాలని చేనేత కార్మికులు సొంత ఇల్లు లేక అద్దెలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆత్మహత్యలు చేసుకోవల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి చేనేత కార్మికులందరికి ఇల్లు నిర్మించుకోడానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం పెట్టుబడులు పెట్టి నేసిన వస్త్రాలను నేరుగా కొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట దుస్స రాంమూర్తి, సోమయ్య, సత్తయ్య తదితరులు ఉన్నారు.



## కరాటాలో మేరీ మదర్ విద్యార్థుల ప్రతిభ

తుంగతుర్తి, మార్చి 12, (ప్రభాతవార్త): జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మండల కేంద్రంలోని మేరీ మదర్



పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించారు. ఆదివారం ఖమ్మంలోని చాంబర్ ఆఫ్ కామర్స్‌లో కీర్తిశేషులు పల్లా జాన్ రాములు మెమోరియల్ వారు నిర్వహించిన నేషనల్ పోటీకాన్ ఖాన్ కరాటే చాంపియన్షిప్ 2023లో పాల్గొని తమ సత్తా చాటారని అన్నారు. ఈ సందర్భంగా ఎం. మహాలక్ష్మి అండర్ 11,కె ప్రత్యూష్య అండర్ 10కె, వర్షిని అండర్ 12, ఏ. నక్షత్ర అండర్ 11, సిహెచ్ మనోజ్ అండర్ 11 అఖిలేష్ అండర్ 13 విభాగంలో ప్రతిభ కనపరిచి మెడల్స్ సాధించారు. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపల్ మేరి విజ్జి మేనేజర్ అలేసియా, వైస్ ప్రిన్సిపల్ రిన్సీ కరాటే మాస్టర్ రాజ్‌కుమార్‌ను విద్యార్థులను అభినందించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

అర్వపల్లి, మార్చి 12, (ప్రభాతవార్త): జాజిరెడ్డిగూడెం గ్రామంలో ఇటీవల పాముకాటుతో మృతి చెందిన బీఆర్ఎస్ నాయకులు గీస వీరయ్య, అనారోగ్యంతో మృతి చెందిన మామిడి వీరమ్మ కుటుంబాలను బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ పరామర్శించారు. సర్పంచ్ కుంబం ఉషారాణి నాగరాజు, నాయకులు కొప్పుల సోమిరెడ్డి, హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీనివాస్, బొమ్మరబోయిన వెంకన్న, కుంబం నాగరాజు, రాంమ్మూర్తి, లొడంగి నాగరాజు, రాములు, యాదయ్య, నరేష్, సైదులు, నాగరాజు ఉన్నారు.



# అటవీ భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు హక్కు పత్రాలివ్వాలి

## - తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాగార్జునరెడ్డి




మఠంపల్లి మార్చి 12 ప్రభాతవార్త

జిల్లాలో అటవీ హక్కు చట్టం ప్రకారం పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు హక్కుపత్రాలు వెంటనేఇవ్వాలని గిరిజన తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం మండలకేం ద్రంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు హక్కుపత్రాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న గిరిజన చైతన్యయాత్ర ఆదివారం మండలకేం ద్రంలో ముగిసింది. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ అటవీ హక్కులచట్టం ప్రకారం 4,200మంది గిరిజనులు దరఖాస్తు చేసుకున్నారని వారికి వెంటనే హక్కు ప త్రాలు ఇవ్వాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేస్తున్న ప్రకటనలకు, జిల్లా స్థాయి అధికారుల మాటలకు ఏమాత్రం పొంతన లేదని ఆయన అన్నారు. దశాబ్దాలకాలంగా పోడుభూములపై హక్కుల కోసం గి రిజనులు పోరాటాలు చేస్తున్నారని అటువంటి పోరాటాలను చులకన చేస్తే ప్రభుత్వం గద్దెదిగడం ఖాయమని ఆయ న అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దీరావత్ రవినాయక్, మాలోతు బాలునాయక్, బాణోతు రాజేందర్‌నాయక్, భూక్యా పాండునాయక్, మాలోతు నాగునాయక్, చీనానాయక్, తెలం గాణ రైతుసంఘం జిల్లా ఉపాధ్య క్షుడు పల్లె వెంకటరెడ్డి, నాగరపు పాండు, సైదులు, శీలం శ్రీను, జగన్‌మోహన్‌రె డ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఉద్యమాలకు ప్రభుత్వాలు వెనక్కి తగ్గాల్సిందే

**అనుమతులు రద్దయ్యే వరకు ఉద్యమం కొనసాగుతూనే ఉంది**

**ప్రజారోగ్య కంపెనీలకు మేము వ్యతిరేకం కాదు**

మునుగోడు, మార్చి 12 ప్రభాతవార్త

ప్రజల జీవనాధారాల కోసం ఉద్యమాలకు ప్రయత్నిస్తే ప్రభుత్వాలు వెనకకు తగ్గాల్సిందేనని, ఈ ఒక్క కంపెనీ కాదు ఇంకా ఆరు కంపెనీలకు టిఎస్ ఐపాస్ ద్వారా అనుమతులను జారీ చేసినట్లు సమాచారం ఉందని, ప్రజల జీవనాధారం జీవన విధానానికి విరుద్ధంగా ఉండే రసాయనిక కంపెనీల అనుమతులను రద్దు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, అఖిలపక్ష నాయకులు అన్నారు. ఆదివారం మండలంలోని కిష్టాపురంలో ఫార్మా కంపెనీ వ్యతిరేక కమిటీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కంపెనీలను గ్రామాలలో నిర్మించేందుకు గ్రామపంచాయితీల అనుమతుల్లో ఇబ్బందులు ఎదురవడంతో రాష్ట్ర ప్రభుత్వం టిఎస్ ఐ పాస్ ద్వారా మీ సేవలో దరఖాస్తు చేసుకుంటే 15 రోజుల్లో అనుమతులు జారీ అవుతున్నాయని, ఈ విషయంలో గ్రామపంచాయితీ, ప్రజల ప్రమేయం లేకుండానే అనుమతులు పొందుతున్నారన్నారు. రియల్ ఎస్టేట్ పేరిట గ్రామాల్లో భూములను సేకరించి కంపెనీలు నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లో అనుమతులు పొంది రసాయనిక కంపెనీలను ఏర్పాటు చేయడం వలన భూగర్భ జలాలు, గాలి, నీరు, భూమిని కలుషితం చేసే రసాయనిక పరిశ్రమలకు మేము వ్యతిరేకమన్నారు. ప్రజారోగ్య కంపెనీలకు మేము వ్యతిరేకం కాదని, రసాయనిక కంపెనీల వలన వాతావరణ కాలుష్యం ఏర్పడి మానవ జీవితాలతో పాటు జీవరాశుల మనుగడే ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం ఉందన్నారు. మునుగోడు ప్రాంతం అంటేనే ముఖ్యంగా గుర్తుకు వచ్చేది ఫ్లోరిన్ ప్రాంతమని అందరికీ తెలిసిందేనన్నారు. ఇప్పటికే చౌటుప్పల్ ప్రాంతంలో నిర్మించిన రసాయనిక కంపెనీల వలన అనేక గ్రామాల్లో కాలుష్యం భూగర్భ జలాలు కలుషితమై ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. గ్రామాల్లో పంటలు పండక జీవనాధారాలను కోల్పోయి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే ప్రభావం ఏర్పడిందన్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని వివిధ గ్రామాల ప్రజలు తమ వ్యక్తిగతంగా భావించి ప్రతి ఒక్కరూ గ్రామంలో నిర్మించే రసాయనిక కంపెనీ అనుమతులను రద్దు చేసేందుకు పోరాడాలని, పార్టీలకతీతంగా అఖిలపక్ష, ప్రజా సంఘాల నాయకులు కలిసికట్టుగా ఉండి ఈ ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేసే వరకు పోరాడి ప్రజలకు అండగా నిలుస్తామని, కేసులు పెట్టినా ఎంతటి త్యాగానికైనా సిద్ధపడి అనుమతులు రద్దు అయ్యే వరకు ఈ పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్, గ్రామ సర్పంచ్ నందిపాటి రాధా రమేష్, ఇప్పర్తి, మునుగోడు సర్పంచ్‌లు బొజ్జ సుజాత శ్రీను, మిర్యాల వెంకటేశ్వర్లు, గుజ్జ సర్పంచ్ జాజుల పారిజాత సత్యనారాయణ, ఎంపిటిసి పోలగోని సైదులు, బిజెపి నాయకులు బూడిద లింగయ్య యాదవ్, ఎన్‌ఎస్ మండల నాయకులు మాదోగని అంజయ్యగౌడ్, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, మాజీ జడ్పీటీసీ జాజుల అంజయ్యగౌడ్, మాజీ ఎంపిపి పోలగోని సత్యం, బోయ లింగస్వామి, బోయ సతీష్, నందిపాటి భూపాల్, సురిగి నరసింహ, గ్రామ మహిళలు, యువకులు, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామచంద్రమూర్తి సుగుణాలు అందరికి ఆదర్శం

## .జెడ్‌పిటిసి అరుణ సురేష్ గౌడ్

దేవరకొండ,మార్చి 12,ప్రభాతవార్త:

శ్రీరాముని సుగుణాలు ఆచరణీయం అని,శ్రీరామచంద్రమూర్తి దీవెనలు అందరిపై ఉండాలని దేవరకొండ జెడ్‌పిటిసి మారుపాకుల అరుణసురేష్ గౌడ్ అన్నారు.ఆదివారం మండలంలోని తాటికోల్ గ్రామంలో వారు తమ సొంత నిధులతో రామాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముడు అందరికి ఆదర్శనీయుడని, సుగుణాల రాముడు శ్రీరాముడు అని అన్నారు.

ఆ రాముడి దయతో అందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఆలయాల నిర్మాణం చేయడం గొప్ప ఆశయమని, ఆశయసాధనతో ముందుకు వెళుతున్నామని, ప్రజలు సహకరించాలని అన్నారు.దేవాలయాలతో భక్తిభావం,ఆధ్యాత్మిక చింతన అలవడుతుందని అన్నారు.తాటికోల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని,దేవరకొండ మండలంలో అన్ని గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా గ్రామ ప్రజలందరి సహకారం,రాముడి దీవెనలతో రామాలయ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరి గిరి, ఉపసర్పంచ్ సామల రవిగౌడ్, మాజీ ఉప సర్పంచ్ పల్లెకాటం గౌడ్, ఎరుకల లక్ష్మీనారాయణ, గౌని సత్యనారాయణ, పల్లె కృష్ణ, బాలయ్య, పల్లెకృష్ణయ్య, అంజయ్య, లాలయ్య, పెద్ద నాగయ్య, చిన్ననాగయ్య,వెంకటయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

మఠంపల్లి మార్చి 12 ప్రభాతవార్త



మండలంలోని భీమ్లాతండాలో నూతనంగా ఏరా ్పటు చేస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓజో ఫౌండేషన్ నేత పిల్లుట్ల రఘు ఆదేశాల మేరకు విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగిందని, ఓజో ఫౌండేషన్ ఆధ్వర ్యంలో నియోజకవర్గవ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలనే సంకల్పంతో అంబేద్కర్ విగ్రహంలేని గ్రామంలో విగ్రహ ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, అదేవిధ ంగా నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, మహాశివరాత్రి సందర్భంగా మేళ్లచెరువులో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి లక్ష 76వేల మందికి అన ్నదానం చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో పాఠశా లలు, దేవాలయాల నిర్మాణానికి ఆర్థికంగా చేయూతనందిస్తున్నామని, ఓజో ఫౌండేషన్‌కు ఆదరు అండగా ఉం డాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్య మట్టపల్లి, మోతీలాల్, రవినాయక్, రాజునాయక్, మేగ్య, కోటేష్ తదితరులు పాల్గొనా ్నరు.

# ఆపదని తెలిసి....అండగా నిలిచి

చిట్యాల రూరల్, మార్చి 12 ప్రభాతవార్త

ఇరవై వేళ్ల క్రితం కలిసి చదువుకున్న స్నేహితులు... మిత్రుని కుటుంబం ఆపదలో ఉందని తెలుసుకుని అండగా నిలిచారు. మండల పరిధిలోని



చిన్నకాపర్తి గ్రామానికి చెందిన హెచ్చు స్వామి సతీమణి లిఖిత ఈ నెల 3న అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఆదివారం గ్రామంలోని మృతురాలి నివాసంలో కుటుంబ సభ్యులు దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదే గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సరంలో స్వామితో కలిసి చదువుకున్న పలువురు పూర్వ విద్యార్థులు హాజరై ఆమె చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. మిత్రుడు స్వామి కుటుంబ పరిస్థితులను తెలుసుకుని తోటి మిత్రులందరూ కలిసి సేకరించిన రూ. 50 వేల నగదును ఆయన కుమార్తె చైత్ర పేరిట తపాలా శాఖలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. డిపాజిట్ చేసిన పత్రాన్ని ఆయన కుటుంబానికి మిత్రబృందం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు బోయపల్లి వెంకన్నగౌడ్, రుద్రారపు లక్ష్మణ్, రుద్రారపు వెంకన్న, మామిడి శంకర్, బాగం బద్రీనాద్, తిర్మలదాసు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాటంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే వేముల

చిట్యాల రూరల్, మార్చి 12 ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం తన జన్మదినం సందర ్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశంను ఆదివారం నకిరేకల్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వెంకటేశంకు శాలువా కప్పి మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బట్టు అయిలేష్ యాదవ్, కొండకింది వెంకటేశం, విద్యాకమిటీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, జెల్లా ముత్తిలింగం, పశుపతి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

నార్కట్‌పల్లి, మార్చి 12 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఆరోగ్య పరిరక్షణకై ప్రైవేటు ఆస్పత్రులలో మెరుగైన వైద్యం పొందడానికి ఆర్థికంగా ఆదుకుని ఆసరాగా నిలిచే ముఖ్యమంత్రి సహాయనిధి పథకం వరం లాంటిదని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.ఆదివారం యల్లారెడ్డిగూడెం గ్రామంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసి మాట్లాడారు.చెక్కులు పొందిన వారిలో పనస సత్తమ్మ రూ.1,00,000/-, వాన పారిజాత రూ.93,000/-, వడ్డేపల్లి ఎల్లేష్ రూ.60,000/-, సార భవాని రూ.34,000 చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.కార్యక్రమంలో గ్రామ నాయకులు మేడి శంకర్,చిక్కుల శంకర్, బోయపల్లి నర్సింహ్మ, వెంకటయ్య, సూర ముత్యాలు,దండు శంకర్,బొడ్డుపల్లి లింగయ్య,బోయపల్లి సాయి, మేడి బాలకృష్ణతదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

నార్కట్‌పల్లి, మార్చి 12 ప్రభాతవార్త

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టుకున్న సంఘటన ఆదివారం నార్కట్‌పల్లిలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం తెల్లవారుఝామున మాండ్ర గ్రామ శివారు నుండి నార్కట్‌పల్లివైపు అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న సమాచారం ప్రకారం టిఎస్30టిఏ4242 వాహనాన్ని పట్టుకుని 80 క్వింటాళ్ళ బియ్యాన్ని సీజ్ చేసినట్లు స్థానిక ఎస్సై బి.రామకృష్ణ తెలిపారు.డిసిఎంలో ఉన్న ఇద్దరు వ్యక్తులు ధారావత్ వెంకటేశ్, మెగావత్ నవీన్‌లను అదుపులోకి తీసుకుని



చట్టపరమైన చర్యలు నిమిత్తం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## 18 లక్షల విలువ గల చెక్కుల అందజేత

నార్కట్‌పల్లి, మార్చి 12 ప్రభాతవార్త

సిఎం సహాయనిధి నిరుపేదలకు పెన్నిధి అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.ఆదివారం నార్కట్‌పల్లిలోని ఆయన క్యాంపు కార్యాయలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 42 మంది లబ్దిదారులకు మంజూరైన 18 లక్షల రూపాయల చెక్కులను లబ్దిదారులకు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.నకిరేకల్ పట్టణానికి చెందిన పోతుల రామకృష్ణకు రూ.1,50,000/- చెక్కును అందజేశారు.కార్యక్రమాలలో ఆయా గ్రామాల నాయకులు, లబ్దిదారులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థాన ఈఓను పరామర్శించిన రేగట్టె

నార్కట్‌పల్లి, మార్చి 12 ప్రభాతవార్త



చెర్వుగట్టు దేవాలయ కార్యనిర్వహణ అధికారి నవన్ కుమార్ కుమారుడు ప్రమాదవశాత్తు కాలువలో మృతి చెందగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, చెర్వుగట్టు సర్పంచ్ మల్ల బాలకృష్ణకు ప్రమాదం జరిగిన కాల్వను పరిశీలించి ఈఓను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి వెంట బండమీది లింగస్వామి , రమేశ్ తదితరులు ఉన్నారు.

# భక్తి భావంతోనే సామాజిక అనుబంధం

నార్కట్‌పల్లి, మార్చి 12 ప్రభాతవార్త

సమాజంలో ప్రతి వ్యక్తికి మరో వ్యక్తితో సత్సంబంధాలను పెంపొందించేది , అదే విధంగా ఆధ్యాత్మికతతో మానసిక ఆనందాన్ని కలిగించేది గ్రామాలలో నిర్వహించే పండుగలు, ఉత్సవాలు అని నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి.ఆదివారం మండలంలోని నిమ్మాని గ్రామంలో పురాతన ఆలయాల పునర్నిర్మాణం కోసం తన వంతు సహకారంగా రూ.1,00,000/- నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ప్రతి పల్లెలోని దేవాలయాలకు మహర్దశ సంతరించుకుందని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలని, ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఆయన అన్నారు.అనంతరం గ్రామంలో కలియతిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.కార్యక్రమంలో సర్పంచ్



దాసరి రాజు,ఉప సర్పంచ్ బుర్రి యాదయ్య, భీముడు, వెంకన్న, కన్నెబోయిన సైదులు, సత్తయ్య, లింగయ్య,బుర్రి మల్లేష్ మరియు ఆలయాల నిర్మాణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంజయ్యను పరామర్శించిన మనోజ్

నార్కట్‌పల్లి, మార్చి 12 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన దుబ్బాక అంజయ్య అకస్మాత్తుగా కిందపడి కాలు విరిగి సికింద్రాబాదులోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న చిరుమర్తి ఫౌండేషన్ ఛైర్మన్ చెరుమర్తి మనోజ్ ఆయనను ఆస్పత్రిలో కలిసి పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని మనో ధైర్యాన్ని కల్పించారు.ఆయన వెంట బొబ్బిలి దేవేందర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధనల ద్వారానే ఏశాస్త్రమైనా అభివృద్ధి చెందుతుంది

నార్కట్‌పల్లి, మార్చి 12 ప్రభాతవార్త

పరిశోధనల ద్వారా మాత్రమే ఏ శాస్త్రమైనా అభివృద్ధి చెందుతుందని, యువ అధ్యాపకులు తమ పరిశోధనల పట్ల స్పష్టమైన అవగాహనతో బాధ్యతగా మెలగాలని సూచించారు మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్యగోపాల్ రెడ్డి మరియు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రిసెర్చ్ ఐసిఎస్ఆర్ దక్షిణ ప్రాంతీయ కేంద్రం ఎస్ఆర్సి హానరరీ డైరెక్టర్ ఆచార్య బి.సుధాకర్ రెడ్డిలు అన్నారు.శనివారం విశ్వవిద్యాలయం మరియు ఐసిఎస్ఆర్ సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక శాస్త్రాల పరిశోధకులు మరియు యువ అధ్యాపకులకు పరిశోధన పద్ధతులపై నిర్వహిస్తున్న మూడు రోజుల కార్యశాలను వారు ప్రారంభించి మాట్లాడారు.మెరుగైన సమాజం కొరకు అత్యుత్తమ పరిశోధనలకు విశ్వవిద్యాలయాలు కేంద్ర బిందువు కావాలని అన్నారు.త్వరితగతిన మారుతున్న సామాజిక పరిస్థితులను ఆకళింపు చేసుకుని వాటిపై క్షుణ్ణమైన అధ్యయనాలు జరగడం ద్వారా సమాజానికి మేలు కలుగుతుందని అన్నారు.విద్యా వైద్యం పర్యావరణం,వ్యాపారం కుటుంబ మానవ సంబంధాలలో జరుగుతున్న మార్పులను అధ్యయనం చేయడం ద్వారా సమాజానికి ఎంతో మేలు కలుగుతుంది అన్నారు.పరిశోధనలకు ఐసిఎస్ఆర్ ద్వారా లభించే సహకారాలను పరిశోధకులకు వివరించారు.నూతన పరిశోధకులకు ప్రాజెక్టులకు పుస్తక ప్రచురణలు మరియు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన పత్రాలు సమర్పించేందుకు గ్రాంట్లు, కొంగొత్త ఆలోచనలతో తమను సంప్రదించిన వారికి ప్రోత్సాహం లభిస్తుందని వివరించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు పరిశోధకులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఆచార్యులు జాకబ్ కల్లె, బి.సుధాకర్ రెడ్డి, డి.చెన్నప్ప, డా॥అనురాధ, డా॥ఆకుల రవి,కార్యశాల కన్వీనర్ డా॥ఆకుల రవి, కోకన్వీనర్ డా॥అంజిరెడ్డి,డా॥మిర్యాల రమేశ్,వివిధ యునివర్సిటీల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి గెలుపే లక్ష్యంగా సమావేశాలు



దేవరకొండ,మార్చి12,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా సశక్తి కరణ్ అభియాన్‌ను ఈ నెల 14నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు , అందులో భాగంగా దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ తెలిపారు. అసెంబ్లీ పరిధిలోని మండల అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, సహ ఇన్చార్జులు, రాష్ట్ర ,జిల్లా నాయకులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే మూర్తినేని ధర్మారావు,రాష్ట్ర నాయకులు చాడా సురేష్‌రెడ్డి,జిల్లా ఇన్చార్జ్ ప్రదీప్ కుమార్,అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, అసెంబ్లీ కన్వీనర్ ఏటి,కృష్ణ, పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, వస్కుల సుదాకర్, పగిళ్ల సాగర్, జిల్లా బాస్కర్ ,సైదులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా సోషల్‌మీడియా కన్వీనర్‌గా నాగార్జున్



చండూరు,మార్చి12,ప్రభాతవార్త:

భారతీయ జనతాపార్టీ నల్లగొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా మాదగోని నాగార్జున నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## కొండమల్లేపల్లి సిఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్

కొండమల్లేపల్లి,మార్చి 12,ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి సర్కిల్ సిఐగా శ్రీనివాస్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ సిఐగా విధులు నిర్వర్తించిన రవీందర్ రాచకొండ కమీషనరేట్‌కు బదిలీపై వెళ్ళారు. నూతన సిఐ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోశాంతి బధ్రత పరిరక్షణకు కృషి చేస్తానని ఫ్రెండ్లీ పోలీస్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పుతామన్నారు. శాంతి భద్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.



# ఈడి అంటేనే వణుకు, ఇది ఒక స్వతంత్ర్య సంస్థ

## తప్పు చేసిన గుండెల్లో రైళ్లు పరుగెడుతాయి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ఇతర సంస్థల కంటే ఈడి ఎందుకింత పవర్ ఫుల్...! అసలు ఈడి అధికారులు ఏంటి..? ఈడి కేసు నమోదైతే జైలుకు వెళ్లాల్సిందేనా...? వంటి ఇంట్రెస్టింగ్ విషయాలు టిబిసి జేఎసి లీగల్ సెల్ అధ్యక్షుడు,న్యాయవాది హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు.ఈడి అధికారులు ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఈడి చర్చనీయాంశం అవుతుంది.ఎందుకంటే ఢిల్లీ లిక్కర్ స్కాం ఎపి,తెలంగాణ,ఢిల్లీ రాజకీయ నాయకులను కుదిపేస్తోంది.నేతలకు వరుసగా నోటీసులు ఇచ్చి ఈడి విచారణ కొనసాగిస్తోంది.సాధారణంగా రాజకీయ నాయకులు...ఏం చేస్తావో చేసుకో..ఏ కేసులకు భయపడేది లేదు అంటుంటారు... అంటి వారు కూడా ఈడి అనగానే కాస్త వెనకడుగు వేయడం ఖాయం.ఈడి పేరు చెప్పగానే ప్రముఖ వ్యక్తులు అయినప్పటికీ వణికిపోతుంటారు.సిబిఐ,ఐటి ఇతర సంస్థల కంటే ఈడి ఎందుకింత పవర్ ఫుల్..! అసలు ఈడి అధికారులు ఎంటీ..? ఈడి కేసు నమోదైతే జైలుకు వెళ్లాల్సిందేనా... ? వంటి ఇంట్రెస్టింగ్ విషయాలు సవివరంగా న్యాయవాది హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు.ఈడి అంటే ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్..! ఇది ప్రధానంగా రెండు చట్టాలపై పనిచేస్తుంది.ఒకటి ఫెమా..మరోసారి పిఎంఎల్ఏ ఫెమా అంటే ఫారిన్ ఎక్స్చేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్-1999 ఇది సివిల్ చట్టం.ఫెమాలో ఫారెన్ ఎక్స్చేంజ్ కరెన్సీలో అవకతవకలు జరిగితే కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకుంటారు.పిఎంఎల్ఏ అంటే ప్రివేన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్-2002 ఇది క్రిమినల్ చట్టం.ఇందులో భాగంగా చట్టబద్ధంగా కాకుండా అక్రమంగా డబ్బులు సంపాదించి చట్టానికి కాకుండా అక్రమంగా డబ్బులు సంపాదించి చట్టానికి దొరకకుండా బ్లాక్ మనీని వైట్ మనీగా చేసుకునే వారిని టార్గెట్ చేస్తారు.అలా అక్రమంగా సంపాదించిన ఆస్తుల్ని ప్రభుత్వానికి అటాచ్ చేయడం ఈడి మెయిన్ డ్యూటీ.

పిఎంఎల్ఏ ప్రకారం ఈడికి 3 సూపర్ పవర్స్ ఉన్నాయి.

నెం.1 కోర్టు పర్మిషన్ కాకుండా ఎవరి ఆస్తులనైనా ఈడి అటాచ్ చేయవచ్చు.దేశంలో మరే ఏజెన్సీకి ఈ అధికారం లేదు.కోర్టు పర్మిషన్ లేకుండా ముందస్తు సమాచారం లేకుండా దేశంలో ఎవరి ఇంట్లో,ఆఫీస్‌లోనైనా రైడ్స్ చేయవచ్చు.

నెం.2 సిబిఐ గానీ,ఇతర పోలీసులు డిపార్ట్మెంట్స్ గానీ విచారణలోట ఉన్నవారితో స్టేట్మెంట్స్ తీసుకుంటారు.కానీ ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ప్రకారం ఆ స్టేట్ మెంట్స్ లను కోర్టులో సాక్ష్యాలుగా పరిగణించరు.అంటే నింది తులు చెప్పిన స్టేట్ మెంట్‌కు మళ్లీ పోలీసులు సాక్ష్యాలు చూపించాలి.ఈడికి అలా కాదు.పిఎంఎల్ఏ సెక్షన్ 50 అండర్ 2 ప్రకారం ఈడి ఎవరి స్టేట్మెంట్ ఐన రికార్డు చేసిందనుకొండి.అది కోర్టులో సాక్ష్యంగా తీసుకు ంటా రు.ఒకవేళ ఆ వ్యక్తి తప్పుడు స్టేట్‌మెంట్ ఇచ్చారని అనుకోండి.మళ్లీ అతడి మీదే చర్యలు తీసుకుంటారు.తప్పు ఈడి అధికారులకు దీనితో ఏ సంబంధం ఉండదు.



నెం.3 సాధారణంగా చట్టం ఏం చెబుతోంది.నేరం రుజువు కానంత వరకు ఎవరైనా నిర్దోషిగా ఉంటారు...! అంటే ఉదాహరణకు ఏ అనే వ్యక్తి ఒకరిని హత్య చేశాడు అని కేసు నమోదు చేస్తే,పోలీసులు,ప్రాసిక్యూషన్ అది ఏ నే చంపాడు అని సాక్ష్యాలన్ని కోర్టు ముందు పెట్టేవరకు ఏ అమాయకుడే ఆ సాక్ష్యాలు సంపాదించడానికి పోలీసులకు నానా ఇబ్బందులు ఉంటాయి కానీ,ఈడీలో అలా కాదు.రివర్స్‌లో ఉంటుంది.మీరు నిర్దోషిని అని నిరూపించబడే వరకు మీరు దోషే..!ఉదాహరణకు ఒక వ్యక్తి అక్రమంగా రూ.10 కోట్లు సంపాదించాడనే ఆరోపణలు వచ్చాయనుకోండి.ఆ వ్యక్తి నా దగ్గర రూ.5 కోట్లే ఉన్నాయి. అవి కూడా సక్రమంగా సంపాదించాను.అని తనే నిరూపించుకోవాలి.లేకపోతే తప్పు చేసినట్లే లెక్క.ఇక్కడ తాను నిర్దోషి అని నిరూపించుకనే బాధ్యత,బరువు ఆ వ్యక్తి పైనే ఉంటుంది.ఈడి అధికారులపై అనవసర టెన్షన్ ఉండదు.ఈడి మోపే ఆరోపణలకు నిర్దోషి అని నిరూపించుకోవడానికి తల ప్రాణం తోకలోకి వస్తుంది.అందుకే ఈడి కేసులంటే నేతలతో పాటు ఇతర రంగాలకు చెందిన సెలబ్రెటీలు సైతం భయపడుతుంటారు.ఈ సూపర్ పవర్స్ వల్లే ఈడి కేసులంటే భయపడిపోతుంటారు.అందుకే ఈ మధ్య కాలంలో సిబిఐ కంటే ఈడి పైనే నజర్ ఎక్కువైందనే విషయం చర్చనీయాంశంగా మారింది.

## ప్రజలకు న్యాయం చేయటానికే నిరంతరం కృషి చేస్తా

### - జడ్పీ చైర్మన్ పుట్ట మధు

*మంథని - ప్రభాతవార్త*

మంథని ప్రాంత ప్రజలకు న్యాయం చేయటానికి తాను నిరంతరం కృషిచేస్తానని సంఖ్యాబలం చూడకుండా తక్కువగా ఉన్న వారివైపు న్యాయం ఉంటే వారికి అండగా నిలుస్తానని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఆదివారం మండలంలోని సిద్దపల్లి గ్రామంలో మంథని, ముత్తారం, రామగిరి మండలాల లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని లారీ యార్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయం ఎటువైపు అటువైపు తాను ఉంటానని తాను ఏనాడు సంఖ్యాబలానికి బయపడలేదన్నారు. లారీ అసోసియేషన్ కోసం తెలంగాణ ఉద్యమం లాగా వారి పోరాటం సాగిందన్నారు. తక్కువ లారీలు ఉన్నను న్యాయం మనవైపు ఉందన్నారు. కాగా ప్రసుత పరిస్థితులపైన చర్చజరగాలని ఏం జరుగుతుందో చర్చిస్తేనే ప్రజలకు తెలుస్తుందన్నారు. 40 సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో సింగరేణి గనులు ఉన్నను కనీస ఉపాధి అవకాశాలు కలి ్పంచాలనే ఆలోచనలు పాలకులు చేయలేదన్నారు. సింగరేణి ఓసిపిలు వచ్చినను ఈ ప్రాంతం వారికి ఉపాధి దొరకలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత అనేక మందికి ఉపాధి కల్పించామన్నారు. సింగరేణి ప్రభావిత గ్రామాల నిర్వాసితుల గురించి గత పాలకులు ఏనాడు ఆలోచనలు చేయలేదన్నారు. ప్రభావిత గ్రామాల నిర్వాసితుల కోసం పోరాటం చేస్తే తనకు లక్షలు ఇస్తామని ఆశచూపారని కాని తాను వారికి లొంగకుండా న్యాయం వైపు ఉన్నానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో లారీ అసోషియేషన్ గౌరవ అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్‌తో పాటు లారీ అసోషియేషన్ నాయకులు పాల్గొన్నారు.




## ఎన్‌సిసి క్యాంపు వద్ద కార్మికుల నిరసన

*మంథని రూరల్ - ప్రభాతవార్త*

మండలంలోని పాతరపుపల్లి గ్రామం సమీపంలోని ఎన్‌సిసి క్యాంపు యాజమాన్యం మొండి వైఖరికి నిరసనగా ఆదివారం కంపెనీలో పనిచేసే డ్రైవర్లు, హెల్పర్లు నిరసన వ్యక్తం చేశారు. ఎన్‌సిసి యాజమాన్యం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. యాజమాన్యం మొండి వైఖరితో కంపెనీలోపనిచేసే కార్మికులకు అన్యాయం జరుగుతుందని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేసూ్త విధులను అడ్డుకున్నారు. కార్మికులు అందరు ఎన్‌సిసి కంపెని ముందు ఆందోళనకు దిగటంతో మంథని సిఐ సతీష్, ఎస్సై వెంకటేశ్వర్ సంఘటన స్థలానికి చేరుకుని కార్మికులతో మాట్లాడి ఆందోళనను విరమింప జేశారు. ఈ కార్యక్రమంలో రచ్చపల్లి గ్రామ సర్పంచ్ కనవేన శ్రీనివాస్, ఉపసర్పంచ్ గుర్రాల సదానందంతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.



## మృతురాలికి పుట్ట మధు నివాళ్ళు


*రామగిరి, మార్చి12, ప్రభాతవార్త*



మండలంలోని కల్వచర్ల గ్రామంకు చెందిన కాంట్రాక్టర్ తుప్పతి క్రిష్ణ కూతురు హరిణి అనారోగ్య కారణాలతో మృతి శనివారం రాత్రి చెందింది. ఈ క్రమంలో ఆదివారం ఆమె పార్థివ దేహానికి జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధూకర్ పూలమాల వేసి నివాళ్ళుర్పించారు. అనంతరం వారి తల్లి దండ్రులను ఓదార్చు. ఆయన వేంట పలువురు నాయకులున్నారు.

## డైరెక్టర్ ఎన్‌వికెకుసన్మానం

*రామగిరి, మార్చి12, ప్రభాతవార్త*



సింగరేణి సంస్థ అడ్రియా లాంగ్‌వాల్ ప్రాజెక్టు జనరల్ మేనేజర్‌గా పని చేసి ఆపరేషన్ డైరెక్టర్‌గా నియమకమైన ఎన్‌వికె శ్రీనివాస్‌ను ఆర్జీ3 ఏరియా టీబీజీకేఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. వివరాల్లోకి వేళ్ళితే ఆదివారం ఆర్జీ3 ఏరియాకు వచ్చిన డైరెక్టర్ ఎన్‌వికెను కలిసి టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో నాయకులు శాలువాతో సన్మానించి పుష్పాగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందించారు. ఈకార్యక్రమంలో ఏఎల్‌పి జీయం కొప్పుల వెంకటేశ్వర్లు, ఏజీఎం సీతారాం, ప్రాజెక్టు అధికారి కొలిపాక నాగేశ్వరరావు, అలాగే ఆర్జీ3 ఏరియాలోని టీబీజీకేఎస్ నాయకులున్నారు.

## సమస్యలపైన మహిళల గళం ఎత్తి పోరాడాలి

### - ఐద్వా జిల్లా కార్యదర్శి మహేశ్వరి

*మంథని - ప్రభాతవార్త*




రాష్ట్రంలో, దేశంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలపైన సమస్యలపైన మహిళలు గళం ఎత్తి పోరాటం చేయాలని జిల్లా ఐద్వా కార్యదర్శి మహేశ్వరి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మంథనిలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపైన దాడులు పెరిగాయన్నారు. పసిపిల్లల నుండి వృద్దుల వరకు లైంగిక దాడులు జరుగుతున్నాయని ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలకు రక్షణలేకుండా పోయిందన్నారు. ఆడపిల్ల పుడుతుందని తెలియగానే చంపివేస్తున్నారని ఈ సంస్కృతి మారాలన్నారు. మహిళలకు సమానపనికి సమానవేతనం ఇవ్వాలని అదేవిధంగా 33శాతం రిజర్వేషన్‌కల్పించాలన్నారు. మహిళల రక్షణకు చట్టాలు తీసుకవచ్చి వారికి రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ల సందీప్, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి గొర్రెంకల సురేశ్ తదితరులు పాల్గొన్నారు

# ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత: ప్రిసెప్టార్ శరత్ చంద్రారెడ్డి

**నాగార్జునసాగర్, మార్చి 12 ప్రభాతవార్త:**

శాస్త్రీయమైన ధ్యానాన్ని మానసిక ప్రశాంతతకు ఆరోగ్యానికి ఉన్నతమైన ఆలోచనలకు వినూత్నంగా రామచంద్ర మిషన్ ద్వారాన హార్ట్‌ఫుల్‌నెస్ ద్వారా ఉచితంగా ధ్యాన యోగాన్ని సమాజానికి అందిస్తుందని సీనియర్ ప్రిసెప్టర్ మెడి కోవర్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ శరత్ చంద్రరెడ్డి తెలిపారు. నాగార్జునసాగర్ పైలాన్‌లో గల శ్రీరామచంద్ర మిషన్ 43వ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శాస్త్రీయ పరిశోధనల, పద్ధతుల ద్వారా లాలాజీ, చారిజి, దాజి గురుపరంపరలో మూడు తరాల అనుభవాలను జోడించి ఆర్ఫుల్‌నెస్ ప్రపంచ వ్యాప్తంగా ధ్యాన సేవలను



అందిస్తుందని అన్నారు. నాగరిక సమాజంలో నిరంతరం మానసిక ఒత్తిడితో సతమౌతమవుతున్న మానవాళికి మానసిక ప్రశాంతతకు ఎకైక ఔషదం ధ్యానం మాత్రమేనని ఆయన వివరించారు. భారతీయ సంస్కృతిలో ధ్యానం ఒక భాగం అని అన్నారు. దృఢ సంకల్పానికి, వినూత్నమైన ఆధ్యాత్మికతకు లోతైన అంత:కరణ శుద్ధికి, నూతన ఆవిష్కరణలకు ధ్యానం అవసరమని డాక్టర్ శరత్ తెలిపారు. నాగార్జునసాగర్ రామచంద్రమిషన్ గత 43



సంవత్సరాలుగా ధ్యానులకు ధ్యాన, ఆధ్యాత్మిక సేవలందిస్తుందని జోనల్ కోఆర్డినేటర్ గురునాథరెడ్డి వివరించారు. యువతకు, మహిళలకు, యువతకు, విద్యార్థులకు, అన్ని వయస్సుల వారికి శాస్త్రీయంగా జ్ఞాన పద్దతులను అందిస్తున్నట్లు తెలిపారు. తొలుత కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ నాగార్జునసాగర్ ఇన్‌చార్జీ సత్యేంద్ర ప్రకాష్ స్వాగతం పలికారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో చేపట్టిన యోగా మహోత్సవం కార్యక్రమంలో భాగంగా యోగా, ప్రాణాయామ, ధ్యానాన్ని కుల, మత, వర్గ ప్రాంతాలకతీతంగా అంతర్జాతీయంగా ధ్యాన, జ్ఞానాన్ని అందించడమే రామచంద్ర మిషన్ లక్ష్యమన్నారు. కోఆర్డినేటర్ నరేందర్‌రెడ్డి మానసికంగా, శారీరకంగా, భావోద్వేగపరంగా అన్నింటిని అధిగమించడానికి ధ్యానం ఒక్కటే నివారణ అని తెలిపారు. తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల వివిధ జిల్లాల నుండి రిసెప్టర్స్, అభ్యాసులు ధ్యానులు దాదాపు 400మంది పాల్గొన్నారు. 43వ వార్షికోత్సవ వేడుకలను విజయంతం చేసినందుకు స్థానిక ధ్యానులు హృదయపూర్వకంగా స్వాగతం తెలిపారు. ధ్యానులు తమ అనుభవాలను పంచుకున్నారు. నాగార్జునసాగర్ కేంద్రాన్ని మొదటి నుంచి సేవలందించిన వారికి ఆత్మీయ అభినందనలు, కృతజ్ఞతలను స్థానిక సెంటర్ నిర్వాహకులు చిరంజీవిరెడ్డి తదితరులు తెలిపారు. తదుపరి వీళ్ల ప్రాంతాల నుంచి వచ్చిన వారు బుద్ధవనమ్ నాగార్జునకొండను సందర్శించారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి మార్చి 12 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట పల్లిరావు, కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమనీయం, రమనీయం

## వెంకటేశ్వరుని కళ్యాణం

**వలిగొండ ప్రభాతవార్త :**



మండలంలోని మాందాపురం గ్రామంలో గల శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 15వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్ఆర్ఐ ఎస్.ప్రభాకర్‌రెడ్డి, పారిశ్రామిక వేత్తలు ఎస్.వెంకట్‌రెడ్డి, డాక్టర్ రంజిత్ రెడ్డిల సహకారంతో నిర్మించిన దేవాలయంలో ఎటా వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్మించడం ఆనవాయితీ. స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలను ఆలయ నిర్మాణా దాతలు అందించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎస్.సాగర్‌రెడ్డి, ఉపేందర్ రెడ్డి, భూపాల్‌రెడ్డి, సోమిరెడ్డి, కూసంగి రాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలనలో సంస్కరణలు చేసిన ఘనత కెవీ సత్యనారాయణది

**హాలియా, ప్రభాతవార్త. మార్చి 12:**

సోషలిస్ట్ భావజాలంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనలో అనేక సంస్కరణలు చేసిన ఘనత, సమాజంపై లోతైన అవగాహన కలిగిన గొప్ప మేధావి మాజీ ఏపీపీఎస్‌సీ సభ్యులు కెవీ సత్యనారాయణ ది అని ఏఐసీసీ సభ్యులు కుందూరు జానారెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. హాలియాలో ఆదివారం కెవీ సత్యనారాయణ విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం చైతన్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేఇన ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ 1989 లో ఎన్‌టీఆర్ టీడీపీ పార్టీ ఆవిర్భావంలో కీలకంగా వ్యవహరించి సంస్థాగత నిర్మాణంలో చురుగ్గా పాల్గొని ఎన్‌టీఆర్‌కు అంతరంగిక సలహాదారుడిగా వ్యవహరించి నాడు రాష్ట్రంలో మండల వ్యవస్థ, స్త్రీల ఆస్తి హక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడంలో ఆయన ఆలోచనలో నుంచే పుట్టాయన్నారు. ఏపీపీఎస్‌సీ సభ్యుడిగా కమీషన్ అంశాల్లో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహనీయుడని వారి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి నియోజకవర్గంపై కులాల వారిగా అవగాహన కలిగిన వ్యక్తిగా ఎంతో మంఅ రాజకీయ ఎదుగుదలకు దోహం చేసిన మహనీయుడని ఈసందర్భంగా పలువురు వారి సేవలను కొనియాడారు. పలువురు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు చెరుకూరి సుబ్బారావు, కిరణ్, చౌదరిలు అతిథిలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మాజీ జెడ్‌పీ చైర్మన్ సీడీ రవికుమార్, గడ్డం భాస్కర్‌రెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, మబువ్వా అరుణ్‌కుమార్, బాణావత్ బాబురావునాయక్, కుందూరు వెంకట్‌రెడ్డి, చవ్వా







బ్రహ్మానందరెడ్డి, యడవల్లి నరేందర్‌రెడ్డి, మిట్టపల్లి వాసులు, కుందూరు వీరకోటిరెడ్డి, శంకర్‌నాయక్, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, రావుల చినబిక్షం, రాంబాబు, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌నాయక్, కౌన్సిలర్లు వర్ర వెంకట్‌రెడ్డి, ప్రసాద్‌నాయక్, నల్లబోతు వెంకటయ్య, శ్రీనివాస్, అంజనేయులు, సైదులు,కొండేటి శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, అవుతా సైదులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలి

**చిట్యాల, మార్చి 12 ప్రభాతవార్త**

మతోన్మాద బిజెపి విధానాలను ఎండగట్టేందుకు సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 17 నుండి 29 వరకు జరిగే జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన సిపిఎం నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల సాధన కోసం కొట్లాడి సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తూ కార్పోరేట్ సంస్థలకు కంపెనీలకు ప్రజల ధనమును దోచి పెట్టే విధంగా మోదీ వారికి చట్టాలను రూపొందించడం సిగ్గుచేటని మండిపడ్డారు. భారతదేశాన్ని అదానీ లాంటి కుబేరులకు తగినంత సంపద దోచుకునే సాధనంగా మోదీ విధానాలు రూపొందించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌తో ధనిక వర్గాలకు తప్ప పేద, మధ్యతరగతి ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. 44 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను, విద్యుత్ సవరణ బిల్లు పెట్టడంతో సబ్సిడీలను విచ్చేసి కార్పోరేట్ శక్తులకు అమ్మాలని చూస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ పని దినాలను 100 నుండి 200 రోజులకు పెంచి కనీస వేతనం రోజుకు రూ. 600 చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించే అన్ని ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర చెల్లించేలా కొనుగోలు గ్యారెంటీ చట్టం చేయాలన్నారు. జనచైతన్య యాత్రను జయప్రదం చేసేందుకు మండలాల్లో మండల సదస్సులు, జీపు ప్రచార జాతలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిట్ట నగేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాయకులు మేక అశోక్‌రెడ్డి, అవిశెట్టి శంకరయ్య, ఆరూరి శ్రీను, జిట్ట సరోజ, బొడ్డుపల్లి వెంకటేష్, చెర్కు పెద్దులు, ప్రజా సంఘాల నాయకులు పామనుగళ్ల అచ్చాలు, మల్లం మహేష్, నార బోయిన శ్రీనివాసులు, శీలారాజ య్య, రుద్రారపు పెద్దులు, ఐతరాజు నర్సి ంహ, మెట్టు నర్సింహ, పరమేష్, పంది నరేష్, నకిరేకంటి రా ములు, అక్కనపల్లి నాగయ్య, కోనేటి రాములు తదితరులు పాల్గొన్నారు.

